ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 214 MONDAY 7th NOVEMBER 1949 వెల ఒకఅణా } Founder: K.NageswaraRao

అమెరికాలో భారత ప్రధాని చరిత్రాత్మక పర్యటన సమాప్తం

ఐక్య ఇండొనీషియా సమితి ఏర్పడగానే 'ఉద్యమాన్ని' ప్రారంభించడానికి కమ్యూనిస్టుల సన్నాహాలు

బటేవియా, నవంబరు 5: ఇండొనీషియా యూనియన్ ఏర్పడిన మరుక్షణంనుంచీ తీవ్రమైన రాజకీయోద్యమాన్ని ప్రారంభించాలని కమ్యూనిస్టులు ఆలోచనలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ప్రస్తుతంలో ఇండొనీషియాలో అయోమయంగావున్న ఆర్థిక పరిస్థితిని, సైనిక పరిస్థితిని వినియోగించుకొని ఏదో గందరగోళం చెయ్యాలన్న భావం వారికి వున్నదని పరిశీలకులు అంటున్నారు.

కాని ఈ పార్టీకి తగిన నాయకత్వం లేదన్న విషయం అందరు గుర్తించింది. ఈ మధ్య మాడియంలో లేవదీసిన విప్లవం విఫలంకావడం, అందులో మూసో, అమీర్ షరిఫుద్దీనంటి నాయకులు మడియాంమరికొంతమంది ప్రముఖ నాయకులను కొందరిని అరితీయడం, వీటివల్ల ఈ ఉద్యమం బాగా దెబ్బతిన్నది.

టాన్ మలక్కా మరిరితీసినట్లు వార్తలు వచ్చాయిగాని, అతను ఇంకా బ్రతికి వున్నాడని కమ్యూనిస్టులు ప్రచారం చేస్తూ, ఈ ప్రచారంమీద కొత్త ఉద్యమాన్ని కడుతున్నారు.

రాజఘట్టంలో 'రెడ్‌వుడ్' మొక్క

వ్యవసాయ శాఖ పరిశోధకుని ప్రయత్నం

న్యూఢిల్లీ, నవంబరు 5: మహాత్మా గాంధీ సమాధిస్థలియైన రాజఘట్టంలో 'రెడ్‌వుడ్' మొక్క నాటుటకు వ్యవసాయశాస్త్ర పరిశోధకుడు, బోర్డ్ పెజ్ అనుమతి సంపాదించాడు. ఈ చెట్టు నాలుగు వేల సంవత్సరాలు జీవిస్తుందట. బాగా పెరిగితే మానుచుట్టు కొలత 110 అడుగులు, ఎత్తు 375 అడుగులు ఉంటుందట. ఈ మొక్కలను తాను అనేక ప్రదేశాలలో నాటానని, వాటన్నింటిని కాలిఫోర్నియా నుంచి తెచ్చానని పెజ్ అన్నాడు.

డచ్‌సేనల ఉపసంహారం ప్రారంభం

బటేవియా, నవంబరు 5: మేడియం, సోలో ప్రాంతాలనుంచి డచ్చిసేనల ఉపసంహారం ప్రారంభమైనది.

ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు గెరిల్లాల ఉనికి ఎక్కువగావుంది.

ఈ విషయాలను ఇవ్వాళ డచ్చివారు అధికారికంగా ప్రకటించారు.

ఇక్కడ నుంచేకాకుండా ఇతర ప్రాంతాలనుంచికూడా డచ్చిసేనలు తిరలిపోతున్నాయి. ఇవన్నీ మధ్యజావాలో వున్నాయి. ఈ ప్రాంతాలు ముఖ్యంగా ...

మూడు వారాల జైత్రయాత్ర సమీక్ష

"నెహ్రూ అభిలషిస్తున్నది ప్రపంచశాంతి స్థాపనలో అమెరికన్ల సహృదయతను మాత్రమే"

న్యూయార్కు, నవంబరు 4: పండిట్ నెహ్రూ అమెరికా కెనడాలలో 3 వారాలుగా చేస్తున్న చరిత్రాత్మకమైన పర్యటన నేటితో సమాప్తమైనది. "ప్రపంచ రాజకీయ వేత్తలలో అగ్రగణ్యుడు," "గాంధీమహాత్ముని ఆధ్యాత్మిక వారసుడు," "నవజాగరిత ఆసియా అధినాయకుడు" ఇత్యాది అపూర్వ ప్రశంసా వాక్యాలతో పండిట్ నెహ్రూకు అమెరికా పత్రికలు స్వాగతమిచ్చినవి. నిశితమైన ధీశాలిగాను, వాగ్మిగాను, గాంధీమత ప్రచారకుడుగాను, నడిచన్న ఈమేటి నాయకుని ప్రఖ్యాతి అమెరికా జైత్రయాత్రతో దిశదిశలకు పాకిపోయింది. అమెరికా కెనడాలలో ఆయన ఎక్కడ పర్యటించినా ఆయన కార్యకలాపములూ ఆయన గురించిన వార్తలే పత్రికలలో పుటనిడివి శీర్షికలతో రుద్రాక్ష ప్రమాణాక్షరాలతో ప్రముఖంగా ప్రచురించబడినవి.

అగ్రరాజ్య విభేదాలలోను స్పర్థలలోను తాను ఎవరిపక్షమూ పట్టకుండా పటస్థమైన ఖరిని అవలంబించినప్పటికీ పండిట్ నెహ్రూ విధానంయెడ సార్వజనీనమైన ఆదరము, వ్యక్తిగతంగా ఆయనపట్ల ప్రశంసలు ... సించింది: "ప్రపంచ మహాపురుషులలో అగ్రగణ్యుడైన వ్యక్తి, ఈ వాడు మాడిసన్ విస్కాన్సిన్ రాష్ట్రంనకు విస్కాన్సిన్ విశ్వవిద్యాలయమునకు అతిథిగా విచ్చేసియున్నాడు. పండిట్ నెహ్రూ

(3-వ పేజీ తిరువాయి)

పండిట్ నెహ్రూ వినోద కాలక్షేపం

న్యూయార్కు, నవంబరు 5: దీర్ఘ పర్యటన ప్రయాసనుండి విశ్రాంతి తీసుకొనే అవకాశం పండిట్ నెహ్రూకు నిన్న రాత్రి ప్రథమ పర్యాయంగా లభించింది. పండిట్ నెహ్రూ నిన్న న్యూయార్కులో ఒక నాటక మందిరానికి వెళ్లి "లాస్ట్ ఇన్‌ది స్టార్స్", అనే శ్రవ్య నాటకాన్ని చూచెను. ఈ నాటకం దక్షిణ ఆఫ్రికాలో జాతి వైషమ్యాలకు సంబంధించినది.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో ప్రధాని నెహ్రూ గోష్ఠి

ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయసందర్శనం

న్యూయార్కు, నవంబరు 5: భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈ వేళ న్యూజెర్సీలోని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయాన్ని దర్శించెను. అమెరికాలో పండిట్ నెహ్రూ ఇంతవరకు చూసిన విశ్వవిద్యాలయములలో ఇది తొమ్మిదవది. ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయములో భారతీయవిద్యార్థులు 30మంది దాకా ఉన్నారు. పండిట్ నెహ్రూ కల్నల్ ఉన్న నాయర్ శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఇందిరగాంధీని వెంటబెట్టుకొని కారులో ప్రొద్దున 10-30 గం. కు యూనివర్సిటీకి వచ్చెను. పండిట్ నెహ్రూ ప్రొ॥ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఇంటికి వెళ్లి, ప్రపంచ ప్రసిద్ధుడైన ఆ వైజ్ఞానికునితో గంటసేపు సంభాషించెను.

విశ్వవిద్యాలయంలో పండిట్ నెహ్రూకు అధ్యక్షుడు హారోల్డ్ డాడ్స్ స్వాగతమిచ్చెను.

పండిట్ నెహ్రూ భారతీయ విద్యార్థులను కలుసుకొని వారితో కొద్దిసేపు ఇష్టాగోష్ఠి చేసెను. ...

అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రుల సమావేశం

చైనా, దూరప్రాచ్య స్థితిపై చర్చలు జరిగే సూచన

వాషింగ్టన్, నవంబరు 5: బ్రిటిషు, ఫ్రాన్సు, అమెరికా విదేశాంగ మంత్రుల సమావేశం బుధవారంనాడు పారిస్‌లో జరుగుతుంది.

ఈవిషయాన్ని నేడు అమెరికన్ స్టేట్ డిపార్టుమెంటువారు ప్రకటించారు.

ఈ సమావేశం రెండురోజులు జరుగుతుంది. అంటే గురువారంతో ముగుస్తుంది.

ఇంకా ఈ సమావేశానికి ఎజెండా ఏమిటో తెలియదు. అదితయారు కాలేదు. ఇక్కడ జర్మనీ సమస్యనుగూర్చి చర్చ జరిగే సావకాశంగూడా అంతగాలేదు.

అయితే వీరు ఈ సమావేశంలో ముఖ్యంగా ...

ఆసియాలోని బ్రిటిష్ రాయబారుల సంప్రదింపులు

యూరప్ కౌన్సిల్‌లో పశ్చిమజర్మని సభ్యత్వం?

బొంబైలో అఖిలభారత ప్రాచ్య విజ్ఞానపరిషత్ సమావేశం

గవర్నర్ మహారాజసింగ్ ప్రారంభోత్సవం

బొంబాయి, నవంబరు 5: బొంబాయి గవర్నర్ సర్. మహారాజసింగ్, 15 వ అఖిలభారత ప్రాచ్య విజ్ఞానసభ ప్రారంభిస్తూ, ఇలాగ అన్నారు. "భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యం సంపాదించింది. ఇది మన అదృష్టమే. అయితే పాండిత్యానికీ మేధా ప్రయత్నాలకు, ఎల్లలులేవు. అన్నిదేశాలు తమతోడిదేశాల దగ్గరనుండి ...

ప్రాచ్య విజ్ఞాన పరిశోధనలను గురించి ముచ్చటిస్తూ డాక్టరుగారే ఇలాగ అన్నారు. ఈ దేశంలో ప్రాచ్య విజ్ఞాన పరిశోధనలు ఎన్నో ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది. ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం దీని విషయంలో ఒక పెద్ద ప్రణాళిక అమలులో పెట్టదలుచుకున్నది గాని, ధనం లేకపోవడం వల్ల అది మానివేయవలసి వచ్చింది.

... వం ఇవ్వాలని, ఈ భాషలకు అధునాతన భారతీయులతో చాలా సన్నిహిత సంబంధం ఉన్నదనీ, అందుచేత ఈ భాషలకు బాగా ప్రోత్సాహం ఇవ్వాలనీ అన్నారు.

ఈ సమావేశం అయిన పిమ్మట బొంబాయి గవర్నరు సర్. మహారాజసింగ్ అతిథులందరికీ విందు చేశారు.

... సరించి, భారతదేశాన్ని ఎదుర్కొంటున్న విద్యావ్యాప్తి సమస్యలను గురించి ప్రస్తావించెను. విద్యార్థులు విశ్వవిద్యాలయంలోంచి వైటకి రాగానే వారు జీవితరంగంలో అనేక అపూర్వ పరిణామాల ప్రాంగణంలో అడుగుపెట్టవలసి ఉంటుందనీ, విద్యార్థులు ఈమార్పులు అన్నిటినీ సన్నద్ధం కావాలనీ చెప్పెను.

1951 సం॥ములోగా 44 లక్షల టన్నుల అధిక ఆహారోత్పత్తి

అడవులను చదును చేయుటకు 365 ట్రాక్టర్లు

లక్నో, నవంబరు 5: సం॥ రా॥ ముల యందలి టెరై ప్రాంతములో అడవులను కొట్టి చదునుచేసి వ్యవసాయమునకు అర్హమైనవిగా చేయుటకును, సం॥ రా॥ ములు, మధ్య భారతమూ, సి. పి. భోపాలులలో నున్న 60 లక్షల ఎకరముల బంజరు భూమిలో 8 లక్షల ఎకరములను లా సాగునీకి తీసికొనివచ్చుటకును ఈ మాసములో 365 ట్రాక్టర్లు పని చేయునని ఇండియా ప్రభుత్వమువారి ఆహారోత్పత్తి శాఖ కమిషనరు శ్రీ ఆర్. కె. పాటిల్ గారు నేడిచ్చట పత్రికాప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ చెప్పిరి.

ఎరిత్రియా సమస్యా పరిష్కారం

భారతప్రతినిధి కృషి ప్రశంస

లేక్ సక్సెస్, నవంబరు 4: ఎరిత్రియా భవిష్యత్తు నిర్ణయించే విషయంలో, భారత ప్రతినిధి సర్ బెనిగల్ నరసింగరావుగారి కృషికి, రాజకీయసంఘంలో నేడు ధన్యవాదము లభింపబడినది.

సర్ బెనిగల్. రామారావుగారు ఇటలీ ...

"రేపో మాపో ఆఫ్రికన్లు స్వపరిపాలన సంపాదించి తీరుతారు"

దక్షిణాఫ్రికాలో ఏజెంట్ జనరల్‌గా పనిచేసిన మహారాజసింగ్ విశ్వాసం

బొంబాయి, నవంబరు 6: ఆఫ్రికాలో వలసరాజ్యముల దుష్పాలన అంతముకాక తప్పదు ఇతరులచే ఇప్పుడు అణగద్రొక్కబడుచున్న ఆఫ్రికనులు రేపో మాపో స్వతంత్రులయ్యేదరు' అని బొంబాయి ...

స్వతంత్రులనని, కెన్యాలో ఐరోపియనులు బలీయముగా వుండుటచేత ఆఫ్రికన్ల అభివృద్ధి ఆలస్యం అవుతుంది ... కెన్యాకు స్వాతంత్ర్యము లభించుటకు ...

లిబియా ఐక్యత

సమితి రాజకీయ సంఘంలో చర్చ

ప్రతిపాదనకు భారత ప్రతినిధి ఆమోదం

లేక్ సక్సెస్, నవంబరు 5: లిబియా ఐక్యతను కాపాడే నిమిత్తం సమితి రాజకీయ సంఘంముందు చర్చకు వచ్చిన ప్రతిపాదనను ఇండియా నేడు బలపరిచింది.

ఈ ప్రతిపాదన మీద మాటలాడుతూ భారత ప్రతినిధి సర్ బి. ఎన్. రావు బర్మా విషయాన్ని ఉదాహరణక్రింద పేర్కొంటూ, ఆదేశంలో షాన్ రాష్ట్రాలని ఒక ప్రాంతం వున్నదని, బర్మా యూనియన్‌లో అవి చేరడానికి ముందు కొంత వేచివుండేటట్లు కారణంగా రాజ్యాంగంలో ఆ రాష్ట్రాలు చేరడానికి, అవసరమైనప్పుడు విడిపోడానికీ, వీలుగా కొన్ని అంశాలు చేర్చేసరికి, ఆ ప్రాంతాలవారు బాగా ఆలోచించుకొని తరువాత బర్మా యూనియనులో చేరారని ఆయన చెప్పారు.

ఇరిట్రియా విషయంలో అచ్చటకు ఒక విచారణ సంఘాన్ని పంపాలని ఈ సంఘంతో లాటు ఉపసంఘం ఒక ప్రతిపాదనను తయారుచేసింది. ఇట్లా కాకుండా ఇంకో మార్గమేమన్నా వున్నదా అని ఉపసంఘం బుద్ధిపూర్వకంగా చేసుకొని ఆలోచించినా మార్గాంతరం కనిపించకపోవడం చేతనే ఇట్లా చేయవలసి వచ్చిందని సర్ బి. ఎన్. రావు అన్నారు.

సోమాలీలాండును 10 సంవత్సరాలపాటు ఇటలీధర్మకర్తృత్వం క్రిందవుంచాలని ఉపసంఘం సూచించింది. గాని, ఈ విషయంలో అభిప్రాయ భేదాలు తప్ప కుండా పొటమరిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఎటూ తేల్చుకోలేకుండా వున్నా వారి అనుమానాలను నివృత్తి చేయగల సవరణలను ప్రతిపాదించగలనని అర్జెంటీనా ప్రతినిధి చెప్పడం ముదావహం గావున్నదని అయన అన్నారు, ఇటువంటి అనుమానాలను పారద్రోలడానికే ఇండియా ధర్మకర్తృత్వపు ఒడంబడికకు 6 అంశాన్ని ఒకదాన్ని చేర్చాలని కోరిందనికూడా సర్ రావు అన్నారు.

ఈ ఆరో అంశం ఈ వలసకు సంబంధించి తయారయ్యే రాజ్యాంగంలో ఏయే విషయాలు వుండవలసింది పేర్కొన్నది ఈ ప్రాంతంలో అధికారం అంతా ప్రజలది. వారితరఫున ఒక అధికారిక వర్గం ఈ అధికారాన్ని చలాయిస్తుంది. అది గూడా రాజ్యాంగంలో చెప్పబడిన విధంగానే ఈ అధికారాన్ని ఒక పాలకుడు ఆచరణలో పెడుతూ వుంటారు. ఈ నూతన అపాలక వర్గం నియమిస్తుంది ఈయనకు ఇందులో సహాయం చెయ్యడానికి ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చెయ్యాలి ఇందులో 5 గురు సభ్యులు వుంటారు ఈ 5 గురుని ఆ ప్రాంతంలోని వివిధ రాజకీయ పక్షాల్లోంచి ఎంచుకోవాలి దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలు, ఈ విషయాలకు సంబంధించి నంతవరకు ఆ పాలకుడు సమితి చెప్పిన విధంగా నడుచుకోవాలి. తక్కిన అన్ని విషయాల్లోను అయన తన కౌన్సిల్ చెప్పినట్లు నడవాలి

ఈ ప్రాంతంలో శాసనాధికారంగూడా ఈ పాలకుని చేతుల్లోనే వున్నా, అందుకోసం ఆయన ప్రజాప్రతినిధులతో గూడిన ఒక విస్తృతమైన కౌన్సిల్‌ను ఏర్పాటు చెయ్యాలి. అవసరాన్నిబట్టి సమితితోటూను సంఘాలతో సంప్రదించి ఆయన ఆర్డినెన్సులుగూడా జారీ చెయ్యవచ్చు

ఈ ప్రాంతంలో న్యాయపాలన వ్యవహారం అంతా సుప్రీంకోర్టు చేతుల్లో వుంటుంది, దీనికి అనుబంధంగా ఇంకొన్ని కోర్టులుగూడా పనిచేస్తూవుంటాయి. సుప్రీంకోర్టు జడ్జీని పాలకుడే నియమించినా, ఆయన్ని తొలగించే అధికారం సమితికి మాత్రమేవుంది

ఇచ్చట పరిపాలనా వ్యవహారాన్ని నడుపుతున్న అన్ని శాఖలవారు గూడా మానవహక్కులకు, ప్రధాన స్వాతంత్ర్యాలకు విరుద్ధంగా పోకుండా, జాతిమత భాషా వివక్షతలేకుండా తమ కర్తవ్యాన్ని నెరవేర్చుకుంటూ పోతూ వుండాలి

ఈ రాజ్యాంగంలో అదనంగా ఏమన్నా చేర్చాలంటే, సమితి లేక సంఘం ద్వారా అట్లా చేయవచ్చు. అచ్చట పరిపాలన సక్రమంగా జరుగుతున్నది తెలిసినంతవరకు వుంచవచ్చు. 5 సంవత్సరాల అనంతరం ఇష్టమైతే, పరిస్థితులుబట్టి ప్రస్తుతం ధర్మకర్తృత్వంక్రింద వుంటున్న ఈ ప్రాంతాన్ని స్వతంత్ర రాజ్యంగా సమితి ప్రకటించవచ్చు.

ఇవీ, ఇండియా చేసిన సూచనలలో ముఖ్యాంశాలు.

సమితితోటూను రాజకీయ సంఘంలో ఈ అన్ని ప్రతిపాదనలమీద చర్చ జరిగింది. [illegible] 10 మంది [illegible] కౌన్సిల్ వాదించింది. అందులో బ్రిటన్, అమెరికా ఫ్రాన్సు, ఈజిప్టు, ఇటలీ, పాకిస్థాన్ ప్రతినిధులేకాకుండా, స్థానిక ప్రతినిధులు మరి కొంతమందిగూడా వుంటారు. ఎంతవద్దన్నా ఈ సంఘానికి రాజకీయమైన పరివేషం ఏర్పడుతుందని [illegible] ప్రతినిధి వాదించారు. అందువల్ల పరిస్థితులు సంక్లిష్టమౌతాయని ఆయన అన్నారు.

రాజకీయ సంఘం తాలూకు ఉపసంఘం చేసిన ముఖ్య ప్రతిపాదనలు ఇవి:

(1) 1952 జనవరి 1 నాటికి ఐక్య లిబియా స్వతంత్ర్య రాజ్యం కావాలి. ఈ లోపుగా ఒక కమిషన్, ఒక కౌన్సిల్ అందుకుపనికి దోహదం కల్పిస్తూ సహాయాన్ని చెయ్యాలి. ఈ కౌన్సిల్‌లో 10 మంది సభ్యులు వుంటారు.

(2) 10 సంవత్సరాల అనంతరం ఇటాలియన్ సోమాలీలాండు స్వతంత్ర రాజ్యం అవుతుంది. ఇంతవరకు అక్కడ ఇటలీ ధర్మకర్తృత్వాన్ని నిర్వహిస్తుంది.

(3) ఇరిట్రియా విషయంలో ఇంకా చాలా విషయాలు తెలుసుకోవలసినవి వున్నాయి. గనుక, అచ్చటి ప్రజాభిప్రాయం ఎట్లావుందో తేలేదాకా దాన్ని వాయిదా వెయ్యాలి. ఈ విషయ సేకరణను సమితి ఒక కమిషన్‌ను పంపాలి, ఇందుకు గడువు ఒక్క సంవత్సరం.

ఇరిట్రియా విషయాన్ని వాయిదా వేస్తూ, సోమాలీలాండులో ఇటాలియన్ ధర్మకర్తృత్వాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎథియోపియా ఇరకాటంలో పడిపోతున్నదని ఆ దేశపు విదేశాంగమంత్రి అన్నారు. అందువల్ల తనదేశ భద్రతకు గూడా ముప్పు వాటిల్లే సూచనలు వున్నాయని ఆయన చెప్పారు.

సర్ నరసింగరావు మాట్లాడుతూ, ఇప్పుడు ఉపసంఘం చేసిన ఈ సూచనలు 100 కి 100 పాళ్లు సరైనవని ఎవ్వరూ అనరాదనీ, అయినా అతికష్టమూ, క్లిష్టమూ అయిన ఈ సమస్య పరిష్కరించడానికి మార్గాలు దిద్దేవిగా మాత్రం వున్నాయని అన్నారు. ఇవ్వన్నీ పరిష్కారానికి మార్గాలు, మార్గోపదేశాలు అనిగూడా ఆయన ఉద్ఘాటించారు.

ఉపసంఘంలో ఈ సూచనలమీద ఓటుచేసేటప్పుడు వచ్చేసరికి, మాకు అది ఒక సమస్యగానే పరిణమించింది. ఓటుచేయకపోతే, అసలు పరిష్కారమే అక్కరలేదన్న వాళ్లం కాగలమని మాలో చాలామందికి అనిపించింది.

సర్ బి. ఎన్. రావు లిబియా విషయంలో బ్రిటన్ ప్రతిపాదించిన సవరణలకు వ్యతిరేకంగా మాట్లాడారు. సైరనీకా, ట్రిపోలిటేనియాలతో లిబియాకు ఎటువంటి సంబంధాలు వుండాలి అన్న విషయాన్ని ప్రజలకే వదలాలి అని ఈ సవరణలు కోరుతున్నాయి.

లిబియా ఐక్యరాజ్యంగా ప్రభవిల్లినా, తరువాతి సమావేశమయ్యే జాతీయ పరిషత్తులో అవి విడిపోవడానికి నిశ్చయించుకోవచ్చు, కాబట్టి, దానిని అంగీకరించినా నష్టం ఏమీలేదని సర్ రావు వాదించారు. ముందుగా ఐక్యతను వారిని పురికొల్పడం మన ధర్మం. అందువల్ల ఐక్యలిబియా అవతరణమే నాకు నచ్చింది అని ఆయన స్పష్టంగా చెప్పారు.

సోమాలీ ప్రజల హక్కులను గూర్చి ఒక ప్రకటన చేసే సందర్భంలో ఇటలీ ఇండియా సూచనలను మనస్సులో వుంచుకుంటుందని ఇటలీ ప్రతినిధి సీనార్ అల్బర్టో టార్చియానీ అన్నారు. (సోమాలీలాండు విషయంలో ఇండియా చేసిన సూచనలు పైన వివరించాం)

లిబియా విషయంలో స్వాతంత్ర్యాన్ని, ఐక్యతను ప్రోత్సహించడం బాగానే వుందని అంటూ, అఖిల అరబ్ లోకమున్నూ, ఇటలీయున్నూ ఒక సమాన స్థాయిలో వ్యవహరించగల సమయం ఆసన్నమైనందుకు ఆయన సంతోషాన్ని వెల్లడించారు.

ఇంతటితో రాజకీయసంఘం చర్చలు ఇవ్వాళ్టికి ముగిసాయి. తిరిగి ఈసంఘం సోమవారం నాడు కలుసుకుంటుంది.

నార ఎగుమతి వ్యాపారం పెంచుకోడానికి పాకిస్తాన్ విశ్వ ప్రయత్నం

కరాచి, నవంబరు 4: భారతదేశాన్ని మినహాయించి, మిగతా విదేశాలకు, జనపనార ఎగుమతులను ఎక్కువ చేసుకొని యుద్ధపూర్వపు స్థాయికి చేరుకోవాలని పాకిస్థాన్ విశ్వప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది. యుద్ధపూర్వం ఎగుమతి 42 లక్షల [illegible] విభజనానంతరం, యీ ఎగుమతి పరిమాణం 25 లక్షల [illegible] దిగ్గింది. కొరియా, [illegible] 63 లక్షల [illegible] కావలసినది గనుక.

అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి ప్రజలు తోడ్పడాలి

రాష్ట్ర ఆర్థికస్థితి సౌష్ఠవంగా నే ఉన్నదంటూ ఆర్థికమంత్రి విజ్ఞాపన

ప్రజలస్థితిని అభివృద్ధి చేయడానికి ఉద్దేశింపబడిన అభివృద్ధి పథకములను అమలు జరుపుటలో ప్రజలు ప్రభుత్వమునకు తోడ్పడాలెనని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శనివారంరాత్రి అఖిలభారత రేడియో మద్రాసు కేంద్రంనుండి విజ్ఞప్తి చేశారు. మన్న రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికస్థితి తృప్తికరంగానే ఉందనీ, ఈనాడు ఆస్తి, అప్పు లెఖ్ఖలు చూచుకుంటే ఇవ్వాల్సిన అప్పుకంటే ఆస్తే చాలా ఎక్కువగా ఉండగలదని ఈ సందర్భంలో చెప్పారు.

రాష్ట్రప్రభుత్వ ఆర్థికస్థితి గత మూడు సంవత్సరాల్లో ఎలా ఉంటున్నదో సమీక్షిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారు ఈవిధంగా ప్రసంగించారు:

1949 ఫిబ్రవరి 26 వ తేదీన నేను రాష్ట్ర శాసనసభల్లో 1949-50 సంవత్సరపు ఆదాయ వ్యయ అంచనాలను ప్రతిపాదించినాను. ఆరాత్రే యీఅంచనాలను వివరించాను. తిరిగి మరికొంత కాలానికి అంటే మే మాసారంభంలో రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన అభివృద్ధి పథకాలను గురించి వివరించి చెప్పినాను. అమెరికను డాలరు విలువ తగ్గిపోవడం, రూపాయిమారకం విలువ కూడా హఠాత్తుగా జరిగిన, జరుగుతున్న రిట్రెంచిమెంటు, కంట్రోళ్లు మొదలైనవాటిలో కొందరు మనరాష్ట్ర ఆర్థికస్థితిని గురించి కొంత ఆందోళన చెందుతుంటారు.

ఇప్పటికి మూడేళ్లుగా ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తూఉంది. ఇంతకాలమైన తరువాత ఇవాళ మనం ఏ స్థితిలో ఉన్నాం? మొత్తంగా తీసుకుంటే మనరాబడి చాలా పెరిగింది. అప్పు [illegible] చరమదశలో అనగా 1945-46 సంవత్సరంలో మన రాష్ట్ర ఆదాయం 47.99 కోట్లు ఉండగా 1948-49 సంవత్సరంలో 53.25 కోట్లకు పెరిగింది. ఈ సందర్భంలో మరో విషయం గమనించాల్సి వుంటుంది. 1945-46 సంవత్సరం ఆదాయంలో ఎక్సైజు వల్ల వచ్చిన 16.80 కోట్లు రాబడికూడా చేరి ఉండగా 1948-49 లో మద్యనిషేధం ఫలితంగా ఈ ఆదాయం 3.67 కోట్లకు తగ్గిపోయింది. (అలా తగ్గకుండా వుంటే ఆదాయం 66.52 కోట్లు ఉండెది.) ఈ సంవత్సరంనుంచి ఆ పద్దుకిందవచ్చే ఆదాయం పూర్తిగా పోయి [illegible]. ముఖ్యంగా మన ఆదాయానికి ఆయువుపట్టు వాణిజ్య పన్ను లేనని అందులోనూ విక్రయపు పన్నే అనీ మీరెరుగుదురు. 1945-46 లో ఈ పన్నువల్లవచ్చిన ఆదాయం 6 కోట్లకంటే తక్కువగా ఉంటే 1948-49 లో 13.08 కోట్ల వరకూ ఇందుమూలంగా మనకు ఆదాయం వచ్చింది. ఈ పెరుగుదలకు కారణం ధరల పెరుగుదల అలా ఉండగా 1948 జనవరి 1 నుంచీ పన్ను రేటును పెంచడమే. విక్రయపు పన్నువల్ల వచ్చే ఆదాయం ఇంకా పెరుగుతూ ఉంది ఇతర వాణిజ్య పన్నులవల్ల వచ్చిన ఆదాయం దాదాపు ఒక కోటివరకూ ఉంటుంది. ఇలాగే మోటారు బండ్లపన్ను ఇదివరలో 1 కోటికి తక్కువగా ఉంటూ ఇప్పుడు దాదాపు రెట్టింపు అంటే సుమారు రెండుకోట్లవరకూ పెరిగింది. 1945-46 లో మనవంతుకి వచ్చే ఆదాయం పన్ను 4.31 కోట్లుమాత్రమే ఉంటే 1948-49 లో ఇది 8.42 కోట్లు అయింది. యుద్ధానంతర అభివృద్ధి పథకాలకు, సస్యాభివృద్ధి ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం పోయిన ఏడాది 3.13 కోట్లు గ్రాంటుగా ఇచ్చింది. ఈ విధంగా మన ఆదాయస్థితి ఆరోగ్యవహంగా ఉన్నట్లే కన్పిస్తుంది. అయితే మన ఆదాయాన్ని, రోజు రోజుకూ ఎక్కువ అవుతున్న మన అవసరాల దృష్ట్యా విచారించుకోవలసి ఉంటుంది."

సస్యాభివృద్ధికి ప్రభుత్వం సంకల్పించిన వివిధ పథకాల ఫలితం ప్రజలు ఇచ్చికంగా, హృదయపూర్వకంగా ప్రభుత్వానికిచ్చే సహాయసహకారాలపై ఆధారపడి ఉంటుందని ఆర్థికమంత్రి వివరించారు. తరువాత 1945-46 నాటికీ, ఇప్పటికీ ప్రభుత్వ వ్యయంకూడా ఎలా పెరుగుతూ వచ్చిందో వివరించిన పిమ్మట ఆర్థికమంత్రి పెట్టుబడి పద్దుపై ప్రభుత్వం ఎలా ఖర్చు చేస్తూవచ్చిందో యీలా చెప్పారు:

వ్యవసాయాభివృద్ధి, విద్యుచ్ఛక్తి, పారిశ్రామిక అభివృద్ధి, ఇతర సివిల్ పనులపై చేసే ఖర్చును పెట్టుబడి ఖర్చుగా పరిగణించడం ఆచారం. ఈ ఖర్చును అప్పుచేసి గాని లేక నిలువ ఉంచినది భరించడం మామూలు 1945-47, 47-48, 48-49 సంవత్సరాల్లో యీ పద్దుకింద 16 కోట్లు ఖర్చు [illegible] 4.38 కోట్లు, విద్యుచ్ఛక్తికి 9 కోట్లు, పారిశ్రామికాభివృద్ధికి 1.48 కోట్లు, మోటారు రవాణాకు 60 లక్షలు ఖర్చు అయింది. మనకు యిచ్చిన బాకీల్లో మిగతాభాగాన్ని చెల్లు వేసుకొని తిరిగి ఈ మూడేళ్ళలోనూ స్థానికసంస్థలకు, రైతులకు 9.68 కోట్లు అప్పుగా ఇచ్చాం. ఈ విధంగా ప్రభుత్వఋణం కొంతపెరిగింది. 1946-47 లో 4.09 కోట్ల అప్పు చెయ్యవలసివచ్చింది. ఇందుకు చెల్లించేడీ నాటికి 2-12-0. తరువాత రెండుసంవత్సరాల్లో పెట్టుబడిఖర్చును కేంద్రప్రభుత్వం నుండి 9 కోట్లు అప్పుతీసుకొని భరించడమైంది. 1946 మార్చి 31 న ప్రభుత్వ ఋణం 16.06 కోట్లు ఉంటే 1949 మార్చి 31 న ఇది 27.87 కోట్లు అయింది. అయితే ఈ అప్పు మన ఆదాయంలో సగంమాత్రమే. అంతేగాక ఇందులో సగభాగం మనకు రావలసిన అప్పులక్రిందఉంది. మిగతా అప్పుకు పోవిగా రాష్ట్రప్రభుత్వ ఆస్తి కావాల్సినంతగాఉంది. భారతప్రభుత్వ సెక్యూరిటీల్లో అన్ని ఖాతాలక్రిందా 46.97 కోట్లు ఉంది. ఈవిధంగా మన అప్పుకంటే ఆస్తే 18 కోట్లు ఎక్కువగాఉంది. 1948-49 సంవత్సరం ఆఖరున మన రిజర్వునిధి 38.37 కోట్లుఉంది. అంటే 1946 కంటే నూరుకోట్లు ఎక్కువ. మన ఋణం గత మూడేళ్ళలోనూ 12 కోట్లు ఎక్కువైతే మన కొత్త ఆస్తి విలువ దాదాపు 30 కోట్ల వరకూ పెరిగింది. దీన్నిబట్టి మన రాష్ట్ర ఆర్థికస్థితి యెంత సౌష్ఠవంగా ఉందో మీరే గ్రహించగలరు."

అసలు సమస్య అల్లా ఈ సంవత్సరమూ, వచ్చే సంవత్సరమూ పెట్టుబడి ఖర్చుకు డబ్బు సంపాదించడమేనంటూ ఇందుకు దాదాపు 11 కోట్లరూపాయిలు కావాల్సి ఉంటుందని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు. భారత ప్రభుత్వం 6 కోట్లు ఇస్తుందనుకుంటే ఈ సంవత్సరంగాని, వచ్చే సంవత్సరంగాని ఏమాత్రం అప్పు ఇవ్వడం సాధ్యంగాదని తెలిపినట్లు, వారి ప్రణాళికా కమిటీవారు ఆమోదించిన పథకాలకు మాత్రం ఏమైన ఇవ్వగలరన్నారని ఈ సందర్భంలో గోపాలరెడ్డిగారు చెప్పారు. ఇలాగే అభివృద్ధి పథకాలకు యిచ్చే గ్రాంటు 1 కోటి రూపాయిలయీ ఏడాది తగ్గించి, వచ్చే సంవత్సరంనుంచి అసలు ఏమీ ఇవ్వడం సాధ్యంగాదని భారతప్రభుత్వం చెప్పినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. భారతప్రభుత్వం ఈవిధంగా చేస్తుందని తామనుకోలేదనీ, ఇది తలవనితలంపుగా జరిగిన సంఘటన అనీ, కనుకనే తాము చాలాకాలంగా ఏ రాష్ట్రాన్ని కొరాష్ట్రం ఆర్థికంగా తన కాళ్ళపై నిలబడి ఉండటం అవసరమని హెచ్చరించుతూ వచ్చామని, వీరన్నారు.

భారతప్రభుత్వం ఋణాన్నిగాని, గ్రాంటులనుగాని ఇవ్వనందువల్ల రాష్ట్రప్రభుత్వం సంకల్పించిన, అమలుచేస్తున్న అభివృద్ధి పథకాలను మధ్యలో వదలివేయ జాలదంటూ గోపాలరెడ్డిగారు రాష్ట్ర ప్రజలకీవిధంగా విజ్ఞప్తి చేశారు: ప్రస్తుతం నిర్వహణలో ఉన్న పనులను పూర్తి చేసే నిమిత్తం 1949 మార్చి 31 తరువాత దాదాపు 50 కోట్లు ఖర్చు చేయవలసి ఉంటుంది. ఇదిగాక జమీందారీలను రద్దుచేసేందుకు నష్ట 17 కోట్ల పరిహారం చెల్లించడానికి కూడా డబ్బు చూచుకోవాల్సి ఉంటుంది ఇదంతా కొన్ని ఏళ్ళమీద జరిగేఖర్చే అయినా మన రిజర్వునిధి ఈ ఖర్చులకు పరిపోదు. పోనీ ఉన్న పెట్టుబడులను డబ్బుచేసుకొని ఈఖర్చులను భరిద్దామంటే అది అంత వివేకవంతమైన పనిగాదు. పైగా ప్రతి ఏడూ కొన్నికొన్ని కొత్త ప్రాజక్టులను ప్రారంభించాల్సి ఉంటుంది. డీవాల్యుయేషనువల్ల మనం దిగుమతి చేసుకోవలసిన పరికరాల, యంత్రసామాగ్రి ఖర్చు ఎక్కువైపోతుంది. రిట్రెంచిమెంట్ ద్వారా ఖర్చు తగ్గించడానికి ఈ ప్రభుత్వానికి గల అవకాశం చాలా తక్కువ. కనుక మనం చక్క చేసుకొనడానికి అన్యమార్గాలు అన్వేషించవలసివుంటుంది ఈ అవసరమైన, గాంభీర్యమైన కార్యక్రమంలో ప్రభుత్వానికి తోడ్పడటం ప్రజాసేవాతత్పరులైన ప్రతిఒక్కరి విధ్యుక్తధర్మం. మిగులున్న ధనికులు ముందుకువచ్చి ఋణాలివ్వక పోతే, ప్రజాసేవకులంకట్టి తమపనులను నిర్వహించుకోవలసి ఉంటుంది".

శ్రీ బి. [illegible] [illegible]

ప. గో. జిల్లాబోర్డు కాంగ్రెస్‌పార్టీలో 'తిరుగుబాటు'

14 గురు సభ్యులకు క్రమశిక్షణచర్య తాఖీదులు

విజయవాడ, నవంబరు 5: పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షఎన్నిక సందర్భంలో, రాష్ట్రకాంగ్రెస్ ఆదేశమును పాటించనందుకు, కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించుటకు తిరుగుబాటు ఏర్పాటు చేసినందుకు, ఆ జిల్లాబోర్డుకు కాంగ్రెస్ టిక్కెట్టుపై ఎన్నిక అయిన ఇందుకూరి సత్యనారాయణ రాజు, మేళం సోమయ్య, షేక్ నిజాం సాహెబ్, [illegible] వెంకటస్వామి నాయుడు, తమ్మినేని వెంకటనారాయణ, చిక్కాల సుబ్బారావు చౌదరి, షేక్ ముల్లామహమ్మద్ సాహెబ్, రేపిరెడ్డి రామయ్య, నడింపల్లి వర్దనమ్మ, అర్తమూరి సుబ్బారెడ్డి, కలిదిండి విజయ నరసింహరాజు, చింతలపాటి సీతారామ చంద్ర వరప్రసాదమూర్తిరాజు, అల్లారెడ్డి వేమగిరిరావు, తమ్మలపల్లి వీరభద్రరావు గార్లు, తమను ఆ పదవులనుంచి రాజీనామా ఇవ్వమని ఏల కోరరాదో, తమపై క్రమశిక్షణచర్య ఏల తీసుకోరాదో నవంబరు 20-వ తేదీలోగా రా. కాం. కార్యాలయానికి తెలుపవలెనని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కోరినట్లు రా. కాం. కార్యదర్శి ప్రకటించారు. వీరందరికి విడివిడిగా తాఖీదులు పంపడమైనదనీ, అవి అందినా అందకపోయినా, ఆయా సభ్యులు రా. కాం. కార్యాలయమునుంచి తమపైగల ఆరోపణలను తెలుసుకొని ఆ తేదీలోగా సంజాయిషీలు పంపాలని కార్యదర్శి ప్రకటనలో గలదు.

ఆహారప్రచారమునకు ప్రత్యేకశాఖ

మదరాసు, నవంబరు 6: అధిక ఆహారోత్పత్తి మొదలగువాని ప్రచారము నిమిత్తం ప్రత్యేక ప్రచురణశాఖ వుండవలెనని ఆహారమంత్రి చేసిన ప్రతిపాదనను ప్రధాని అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశములో చర్చించిరి.

ఆర్థిక ఇబ్బందులనుబట్టి ప్రచారశాఖ ద్వారా జరుగుతున్న ప్రచారమే చాలునని అభిప్రాయపడి ప్రత్యేక ప్రచురణశాఖల ఏర్పాటు ప్రతిపాదనను మంత్రివర్గము నిరాకరించినట్లు తెలియుచున్నది.

ఆహారోత్పత్తికి సంబంధించిన మంత్రివర్గ వుపసంఘము సమావేశమై నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకాలో మారరాని బీజలములను వినియోగమునకు తెచ్చు ప్రణాళికను ఆమోదించిరి. ఈ ప్రణాళికకు రు 99000 లు ఖర్చు అయి 81 యకరములు సాగు అవ్వును.

విద్యుత్ సంస్థలను జాతీయం మొనర్చుట

పబ్లిక్‌వర్క్సు మంత్రివద్దకు లైసెన్సుదార్ల రాయబారం

మదరాసు, నవంబరు 6: చెన్న రాజధాని ఎలక్ట్రిక్ లైసెన్సుదారుల తరుపున శ్రీ సి. ఆర్. రామస్వామి, టి. యం. రంగాచారి, టి. యస్. కృష్ణస్వామి, యం. యస్. వెంకటరామన్, డి. కె. రాజుగార్లు నిన్న పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలం వద్దకు రాయబారమువెళ్లి విద్యుత్ కేంద్రములను జాతీయ మొనర్చు సందర్భమున ఒక విజ్ఞప్తిని సమర్పించిరి.

విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు శ్రీ జె. సుందరం, పబ్లిక్ వర్క్సు కార్యదర్శి శ్రీ [illegible] హాజరున వుండిరి.

విద్యుత్ కేంద్రములను జాతీయ మొనర్చ వలసిన జరూరు ఇప్పుడేమీ లేదనియు, బిల్లు ఉద్దేశ్యములలో తెలిపిన కారణములు అర్థరహితముగా వున్నవని అన్యాయ్యభాగా ప్రకటించినందున ప్రజాభిప్రాయము తెలుపుటకు అవకాశమిచ్చి వచ్చే అసెంబ్లీ సమావేశములోగాక మరొకసారి తీసుకొనవలెనని విజ్ఞప్తిలో తెలిపిరి.

జీవనమూల్య సూచిక

మదరాసు, నవంబరు 5: మదరాసు నగరములో కార్మికవర్గముల జీవనమూల్యము 323 వద్ద నిలిచియున్నది.

దీర్ఘరోగుల ఆస్పత్రి

[illegible] ఆస్పత్రి [illegible] పలుగురు కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ [illegible] సీతారామయ్యగారు [illegible] [illegible] శంకుస్థాపన చేసిరి.

ఇంకా ప్రభుత్వ [illegible] [illegible]

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు దాదాపు రు. 10 కోట్ల నష్టం

'రాష్ట్రప్రభుత్వం వరద బాధితులకు వెంటనే సాయపడాలని ఆచార్యరంగా ఉద్ఘాటన

విజయవాడ, నవంబరు 5: ఆచార్య రంగా వరదలవల్ల నష్టపడిన ఆంధ్రదేశం అంతా పర్యటించి, ఈ వేళ ఇక్కడికి వచ్చారు. తూర్పు గోదావరిలో 6 కోట్ల రూపాయలదాకా నష్టంకలిగిందనీ, పశ్చిమ గోదావరిలో 4 కోట్ల రూపాయల వరకు నష్టంకలిగిందనీ రంగాగారు అన్నారు. రెండు జిల్లాలలోను సుమారు 3 వందల జనందాకా మరణించివుంటారని కూడా ఆచార్యరంగా చెప్పారు. ఆచార్యరంగా ఇంకా ఇలాగ అన్నారు. "ఈ వరదలలో రైతులు, రైతుకూలీలు అమితంగా నష్టపడ్డారు. అనేకమైన నష్టములను గురి అవుతున్నా వీరు ధైర్యంగా నిలబడటంచూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను. పశువులు వేలకొద్దీ చచ్చిపోయాయి."

వరదలవల్ల బాధపడుతున్న జనానికి ప్రభుత్వం వెంటనే ఆహారము, వస్త్రాలు సరఫరాచెయ్యాలి.

ఈ విషయంలో మదరాసు గవర్నరు భావనగరు మహారాజా తాను స్వయంగా ఇచ్చిన 5 వేలతో బాధితులసహాయనిధి ప్రారంభించడం ముదావహం. రాష్ట్రప్రభుత్వాన్ని వెంటనే వరదబాధితులను తమ శక్త్యానుసారం సహాయం చెయ్యగలరని ఆశిస్తున్నాను."

కోస్తాలో కలిగిన తుపాన్‌నష్టం

మరికొన్ని వివరాలు

తూర్పు కృష్ణాలో చంద్రమౌళిగారి పర్యటన

బందరు నవంబరు 4: బందరులో విద్యుచ్ఛక్తి లైనులు ఈనెల ఒకటో తారీఖు రాత్రినుంచి బాగుచేయబడినవి. నిన్నటి నుంచి ఇళ్ళకు విద్యుచ్ఛక్తి అందుతున్నది నిన్న సాయంత్రం నుండి విజయవాడతో టెలిగ్రాఫ్ సంబంధాలు కూడా తిరిగి ప్రారంభమైనవి. బందరు బెజవాడలమధ్యరైలు మార్గం బాగుపడనందున తపాలా బంగీలన్ని లారీలో బెజవాడకు పంపబడుతున్నవి. రైలుమార్గం ఎప్పటికి బాగుపడుతుందో తెలియదు.

బందరులో తగినంత బియ్యం నిల్వలు లేవు. పరిసర ప్రాంతాలనుంచికూడా [illegible] రావటంలేదు. అందుచేత పట్టణంలోని రేషన్ డీలర్లకు బియ్యం కొద్దికొద్దిగా సప్లయి చేయబడుతున్నది. డీలర్లు కుటుంబానికి [illegible], రెండు సేర్లకంటే ఎక్కువ ఇవ్వటం లేదు, అందుచేత ప్రజలు బియ్యానికి తెగ ఎగబడుతున్నారు. డీలర్ల ఇళ్ల దగ్గర [illegible] పోలీసుల సహాయంకూడా తెచ్చుకుంటున్నారు.

బందరులో ఇంత బియ్యం కరువురావటానికి కారణం ఈ జిల్లానుండి కొరతజిల్లాలకు ఎగుమతికై నిర్దేశింపబడిన బియ్యము కోటాకంటే 40,000 టన్నులు ఎక్కువగా ఎగుమతి చేయబడటమేనని తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో ప్రజలు నర్రెత్తిపోతున్నారు. గుడివాడ, బందరు, కైకలూరు తాలూకాల్లో తుపానువల్ల ప్రజలు తిండిలేక మాడిపోతూవుండటం, పట్టణప్రాంతాలనుంచి బియ్యం సరఫరా కావటం, ఇదంతా మామూలై ఈజిల్లా బియ్యం పరిస్థితి చాల భయంకరంగా మారుతున్నది. కొన్ని చోట్ల ఎగుమతికై ప్రత్యేకించబడిన చాల టన్నుల బియ్యం అక్కడే నిలిపివేయబడుతున్నవనీ, అయినా మరి కొన్నిచోట్లగల బియ్యం నిల్వలుమాత్రం కివిన్యాబోర్డు ఉత్తరువు ప్రకారం ఎగుమతి చేయబడనున్నవనీ తెలుస్తున్నది.

బందరులో గడిచిన పదిరోజుల నుండి ప్రజలు పంచదార ముఖం మాసి ఎరుగరు.

బందరు తాలూకాలో తుపాను బీభత్సాన్ని విచారిస్తూ, కోస్తా గ్రామాల్లో పర్యటించిన రిటైర్డ్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ. గురుమూర్తి గారు, కుళ్లిపోతున్న పసులవాసన వ్యాధులు వ్యాపించకుండా ప్రభుత్వం ఆరోగ్య సేవా సంచార దళములనేర్పాటు చేయాలనీ, బియ్యం సప్లయి, పంపకమును గూర్చి తక్షణ చర్యలు తీసుకోవాలనీ, కంబళ్లు, ఇతర వస్త్రాలు బీద ప్రజలకు సప్లయి చేయించాలనీ, గృహనిర్మాణ పరికరాలు కూడా సప్లయి చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మద్రాసులో ఉన్న కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పట్టాభి గారు భారతీయ ప్రజలందరికీ సహాయ విజ్ఞప్తిని చేయ్యాలని కూడా ఆయన కోరుతున్నారు.

వడ్ల నిలవలు కలిగిన రైతులు కూడా ఇటీవల ధరలు 12 అణాలు తగ్గించటంవలన మిల్లులకు సప్లయి చేయటంలేదు. ప్రభుత్వం 12 అణాల తగ్గింపు తగ్గించినటులయితే మిల్లులకు వడ్లు బాగాచేరగలవని భావింపబడుతున్నది.

బందరులో పట్టాభి మార్కెట్టు శంకుస్థాపనార్థం విచ్చేసిన స్థానిక పాలనశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు మొన్న సాయంకాలం బయలుదేరి, తుపాను వరదచేత దెబ్బతిన్న ప్రాంతాలను చూచి, ప్రజలకష్టాలువిని, తూర్పుకృష్ణాలో దాదాపు 24 గంటలకాలం ఎడతెరిపిలేని సంచారం చేశారు. వీరితో శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారు (ఎమ్. ఎల్. ఏ.) జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు, ఇంకా పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు కూడా వెళ్ళారు.

నందమూరు, ముంజులూరు, పెడన, గ్రామాలను మంత్రిగారు [illegible] కొల్లేరు, బుడమేరు, [illegible] ప్రాంతాలను కూడా ఆయన చూశారు.

ఒక్క బుడమేరు క్రిందనే 40 వేల ఎకరాలపైగా మునిగిపోయి అధికారులంచనా.

మంత్రిగారి సంచారం అంతటిలోను ఆరుగొలనులో పరిస్థితులు కొంత మనస్తాపకరంగా కన్పిస్తున్నాయి. మోకో పెద్ద పెద్ద ఆసాములున్నారు. చుట్టుప్రక్కల జలమయమైన 5, 6 గ్రామాలనుంచి తేచి వచ్చిన ప్రజలకువీరే సాయపడేయమిచ్చుటంలేదు

పర్యటించినంత మేరలో బాగా దెబ్బతిన్న గ్రామాలు [illegible] గల ఫుట్టపంటు, [illegible] గ్రామాలు, [illegible] - బంటుమిల్లి [illegible] సెంక రాయిపాలెం, గుడివాడ-కైకలూరు రోడ్డుపై [illegible] ఉంటాయి.

న్యాయకార్యశాఖల విభజన

మదరాసు, నవంబరు 6: మంత్రివర్గ ఉపసంఘం నిన్న సమావేశమై న్యాయకార్యశాఖల విభజన నివేదికను ఆమోదించి [illegible], బళ్ళారి, చిత్తూరు, తిరుచ్చిరాపల్లి జిల్లాలలో విభజన అమలుజరుపవలెనని నిర్ణయించినట్లు తెలియవచ్చెను.

తిరుచ్చిరాపల్లి జిల్లాలో విభజన అమలుజరుపవద్దని జిల్లా కాంగ్రెసు సంఘము వారు తీర్మానించిరి గదా అనగా ఆజిల్లా న్యాయవాదులసంఘం అనుకూలంగా తీర్మానించి యున్నదని మంత్రిగారు విలేఖరులతో అనిరి.

"వ్యవసాయ సంస్కరణల నివేదికను ఆమోదిస్తే అనర్థదాయకమైన పరిస్థితులు తప్పవు"

నిర్బంధ సహకార సాగుబడి విధానం పనికిరాదని ఆచార్య రంగా, రామస్వామిరెడ్డియార్ల ఆక్షేపణ

డా॥ రాజేంద్రప్రసాద్‌కు, కాంగ్రెస్ కార్యవర్గానికి ప్రత్యేక నివేదిక సమర్పణ

మద్రాసు, నవంబరు 6: కాంగ్రెసు మహాసభచే నియమింపబడిన వ్యవసాయ విధాన సంస్కరణకమిటీలోని అధికసంఖ్యాకులగు సభ్యులు ఒక అభిప్రాయమునకువచ్చి నివేదికను తయారుచేసియుండిరి. కాని, యీ కమిటీలో సభ్యులుగా నున్న మద్రాసు మాజీప్రధాని ఓ. పి. రామస్వామిరెడ్డియారుగారును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటుగు ప్రొఫెసరు యన్. జి. రంగాగారును పైజెప్పిన అధికసంఖ్యాకులగు కమిటీ సభ్యులతో ఏకీభవించక తమ భేదాభిప్రాయములను క్రోడీకరించుచు మరొక నివేదికను తయారుచేసి సమర్పించిరి. ఈ అల్ప పక్ష నివేదికయొక్క ప్రతులు, ఈ వ్యవసాయ సంస్కరణ కమిటీని నియమించియుండిన కాంగ్రెసు ప్రెసిడెంటుగు డా॥ రాజేంద్రప్రసాదుగారికిని, యీ కమిటీ అధ్యక్షులగు జే. సి. కుమారప్పగారికిని, కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యులకును పంపబడెను. వీరిద్దరి ప్రత్యేక నివేదికలో అధికసంఖ్యాక కమిటీసభ్యుల నివేదికాంశములను యీ క్రిందరీతిగా ఖండించుచు వ్రాసిరి.

మెజారిటీ సభ్యుల నివేదికలోని సిఫార్సులను అనుసరించేయెడల, భూభామందులకును, సేద్యముచేయు రైతులకును చాలా అనర్థదాయకమైన కొత్తగాదాలు సంభవింపగలవు. భూమికి సొంతహక్కు అనేదిన్ని, సాగుచేసికొనుహక్కు అనేదిన్ని వేర్వేరుగా పురాతనకాలమునుండియు ఉన్నట్లుగా మనుస్మృతి మొదలైన గ్రంథములవల్ల తెలియుచున్నది.

సేలుహక్కు, సాగుహక్కు ఇవి రెండున్ను సుస్పష్టిగా ఒకరియందే ఉండేపద్ధతిని వీలైనంతవరకు అత్యధిక సంఖ్యాకులకు సౌకర్యము కలుగజేయవలెననియే మేము సంకల్పించియున్నాము. ఆ రెండు హక్కులను వేర్వేరు ఆసాములకు కల్పించుటయును సవతి వీలైనంతవరకు తగ్గించవలెనని మా ఆశయము. కాని, దుర్బల శరీరులు, పోషకులులేనివారు, వితంతువులు, మైనర్లు, దేవాదాయ ధర్మాదాయ సంస్థలు మొదలైన విషయములలో భూములను గుత్తకిచ్చువచ్చును. చట్టబద్ధమైన కట్టుబడి రేట్లకు లోబడి కవులుకీయవచ్చునని మెజారిటీ రిపోర్టులోని అంశమును ఆమోదించుచున్నాము. రైతులకు, భూభామందులకు మధ్య ఉండవలసిన పరస్పర సంబంధములను గూర్చి మీరు (అనగా అధికసంఖ్యాక కమిటీసభ్యులు) మీ నివేదికలో సూచించిన సలహాలను అనుసరించేయెడల ఉభయులకు అనర్థదాయకమైన కొత్త తగాదాలు వృద్ధికాగలవు. కనుక, మేము యీ భిన్నాభిప్రాయ నివేదికలో ఏ ప్రత్యేక దృక్పథము ననుసరించితిమో ఆ దృక్పథమునే మీరు కూడా అనుసరించేయెడల, మీరు మీ నివేదికలో సూచించిన అనేక సలహాలలోని చిల్లర అంశములను అనులాగ్రహముగా మార్చుకోవలసి వచ్చును.

దేశములో ఉత్తరోత్తర వ్యవసాయ విధానమును సంస్కరింపదలంచిన యెడల 10 ముఖ్యసూత్రములను గమనించవలెను. వీటిని అనుసరించేయెడల వ్యవసాయమునందు నిమగ్నులైయున్నవారి కందరికిని జీవితము సుఖముగా హెచ్చుదశలో సాగుచుండగలదు. ఆ పది ముఖ్యసూత్రము లేవి యనగా:—

(1) వ్యవసాయదారులైన వారిలో అత్యధిక సంఖ్యాకులకు వ్యవసాయ భూములనేసేయుహక్కు కలదు. అట్టి హక్కు వలన వారు సద్వినియోగము చేసికొని ఆర్థికంగా వారు స్వతంత్రజీవనం చేయుగల్గుటకై వారికి అవకాశములను కలుగజేయవలెను. వారు నివసించేడి ప్రాంతములో వారికి సాధ్యమైనంత మేరకు ఎక్కువపంటను వారు పండింపగల్గుటకును, జీవిత సౌకర్యములను వృద్ధిచేయగల్గుటకును అవకాశము లీయవలెను. (2) ప్రస్తుతము ఏ రైతులైనను భూమిలో సాగుహక్కు కలిగియున్న యెడలను, భూస్వామ్యము కలిగియున్న యెడలను, భూములలో భవనములను నిర్మించుకొని యుండిన యెడలను అట్టి హక్కు స్వామ్యములను గౌరవించవలెను. ప్రభుత్వంగాని, కోఆపరేటివు సంస్థగాని, తదితరులుగాని అట్టి రైతుల హక్కులను తొలగించి వాటిని తీసికొనేయెడల, రాజ్యాంగచట్టములోని 24 (2) నిబంధన ప్రకారముగా సక్రమమైన నష్టపరిహారమును యిచ్చి తీసికొనవలెను. (3) ఏ రైతునైన్ను అతని భూమిలోనుండి అతనిని తొలగించేయెడల, అతనికి అన్యత్ర జీవనోపాధిని చూపించినగాని తప్ప, నష్టపరిహారము యిచ్చినప్పటికీ అతనిని నిర్బంధవిధిగా తొలగింపరాదు. (4) ఏ గ్రామములోని, లేదా ఏ ప్రాంతములోని రైతులందు మూడింట రెండువంతులమంది అంగీకరించిననే తప్ప ఆ గ్రామంలో అమలునందున్న వ్యవసాయ అమరకపు విధానమును మార్పుచేయకూడదు. అట్టి నూతన భూవినియోగవిధానములోనికిగాని, నూతన వ్యవసాయసంస్థలోనికిగాని చేరవలసినదిగా ఏ రైతును నిర్బంధింప వీలులేదు. (5) వ్యవసాయ వృత్తివంతులకును, వ్యవసాయేతర వృత్తివంతులకును దేశములోగల సంపద సమవిభాగమై ప్రస్తుతము లేనందువల్లను అట్టి అసమ విభాగము వ్యవసాయ వృత్తివంతులకే నష్టదాయకముగా నుండుటవల్లను, అట్టి వ్యత్యాసమును వీలైనంత త్వరలో తొలగింపవలెను. (6) వ్యవసాయములో పనిచేయు పనివాండ్లకును, యితర రంగములలో పనిచేయు పనివాండ్లకును కూలి రేట్ల విషయంలోను, యితర కార్మిక సౌకర్యముల విషయములోను సమప్రమాణమును వెంటనే కల్పించవలెను. (7) వ్యవసాయమునే వృత్తిగాకలవారు దానివల్ల జీవింపగల్గునట్లుగా ఆర్థిక స్వతంత్రమును వారి వ్యక్తి వికాసమునకు అవకాశమును, వారికి కలుగజేయవలెను. (8) పరస్పరము వంచనచేసి పీడించుట వ్యవసాయ విధానములో వుండరాదు. (9) వ్యవసాయమువల్ల గరిష్ఠ సర్వోత్పత్తి కలుగవలెను. వీలైనంత అత్యధిక సంఖ్యాకులకు వ్యవసాయవృత్తిని కల్పించవలెను. (10) చేయదలచిన వ్యవసాయ విధాన సంస్కరణములు ఆచరణ యోగ్యములై యుండవలెను.

ఈ పది సూత్రములలోను చివరి నాలుగు సూత్రములను మాత్రమే కమిటీ అధిక సంఖ్యాక సభ్యులు వ్రాసిన నివేదికలో అంగీకరించిరి. కాని మొదటి ఆరు సూత్రములను అంగీకరించి యుండలేదు. మిగతా ఆరు సూత్రాలనుకూడా అంగీకరిస్తే నేతప్ప యీ దేశంలోని వ్యవసాయదారుల స్థితి బాగుపడదు. అంతేగాక పంటవృద్ధి కాదు.

భూవసతుల విస్తీర్ణపరిమితి

ఒక్కొక్క ఆసామికి ఎంత భూవసతి ఉంటే జీవింపగలడో, అట్టి ఆర్థిక జీవనాధార భూవసతియొక్క కనిష్ఠ విస్తీర్ణ పరిమితి ఎంత ఉండవలెనో నిర్ణయించుటకు ఆయా ప్రాంతముల భూసారములను బట్టియు, వర్షధారములను బట్టియు, ఇతర నీటి వనరులనుబట్టియు సాధ్యమగును. కనుక, అన్ని ప్రాంతాలకు ఏకరీతిగా శాశ్వతంగా వర్తించేటి పరిమితిని నిర్ణయింప వీలులేదు. ఒక జతఎద్దులు కలవాడు ఎంత పొలమును సాగుచేయగలడో, ఆ జత ఎద్దులను భరించుటకు ఎంతపొలము ఉండవలెనో ఆ లెక్కనుబట్టి ఆర్థికాధారమైన భూవసతి పరిమితిని నిర్ణయించవచ్చునసెడి వాదన పనికిరాదు. ఎందువల్లననగా ఉత్తరోత్తర ఎద్దుల జతలతోగాక, మరనాగళ్లు గల ట్రాక్టరులతో వ్యవసాయము చేయగలరు. కనుక ఎద్దులజతలతో చేయబడు సాగును ప్రమాణంగా స్వీకరింపతగదు.

ఇక అత్యధిక వ్యవసాయ భూమిపరిమితి ఏ ఆసామికైనను యెంత ఉండవలెనను విషయములో స్వతంత్రజీవనోపాధికి కనీసం యెంత ఉండవలెనో దానికి మూడు రెట్లుగా గరిష్ఠపరిమితి ఉండవలెనని ఈ కమిటీ సభ్యులలోని అధికపక్షమువారి నివాదికలో వ్రాయబడెను. కాని గరిష్ఠ పరిమితిని ఈ రీతిగా నిర్ణయించరాదు. వ్యవసాయమునందేమి, ఇతర వ్యాపార రంగములందేమి ఎవరికైనను గరిష్ఠ ఆదాయ ప్రమాణము ఎంతవరకు ఉండవలెననే విషయమై నిర్ణయించుటకొక కమిటీ ఏర్పడవలెను. ఆ కమిటీ నిర్ణయించిన గరిష్ఠప్రమాణాదాయ పరిమితిని బట్టియే వ్యవసాయ భూవసతుల గరిష్ఠ విస్తీర్ణమును కూడా నిబంధించవచ్చును. ఎందువల్లననగా అన్ని వ్యాపారరంగముల యందును ఒక సూత్రమును వర్తింపజేయవలెను. కనిష్ఠ పరిమితికి అయిదు రెట్లు మొదలు 10 రెట్లవరకు గరిష్ఠపరిమితి యుండవచ్చునని మా అభిప్రాయము.

నిర్బంధసహకార వ్యవసాయము పనికిరాదు

ప్రతిగ్రామంలోను వ్యవసాయము సహకార సంస్థద్వారా జరిపించుటకు ప్రభుత్వము పూనుకొనవలెనని యీ కమిటీ అధికపక్ష నివేదికలో సూచింపబడెను. కాని, అట్టి సహకార సంస్థల నేర్పాటుచేసి వ్యవసాయమును ఆ సంస్థలద్వారా సాగించుటకు తగినంతమంది సహకార వ్యవహార నిర్వాహకులు లేరు కనుక నిర్బంధవిధిగా సహకార వ్యవసాయవిధానమును అమలు పరచవలెనను సిఫార్సును మేము ఆమోదించము. కాని, డెన్మార్కు, స్వీడ్స్, అమెరికా, సంయుక్తరాష్ట్రములు, కెనడా రాజ్యములందు సహకార సంస్థలద్వారా వ్యవసాయము జయప్రదంగానే సాగుచున్నది గనుక, ఆ వ్యవసాయపద్ధతిని మేము కూడా ఆమోదించుచున్నాము. స్వంతి పెట్టుబడిదారులను భూభామందులకు గల సొంత లాభసౌకర్యము లన్నియు అటువంటి సహకార వ్యవసాయము నందును కలవు. వారిలోని వ్యవసాయదారులందు మూడొంతులమంది సహకార వ్యవసాయమే తమ ప్రాంతానికి లేదా గ్రామానికి ఉండవలెనని తీర్మానించినయెడల, అట్టి సహకార వ్యవసాయంలో చేరవలెనని మిగిలినవారినికూడా నిర్బంధింపవచ్చును.

వ్యవసాయమువల్లనే దేశానికి ఆహార పదార్థములున్నూ, కట్టుకొనుటకు బట్టలున్నూ లభించవలసియున్నవి. కనుక వ్యవసాయమనేది దేశావసరమైన ప్రప్రథమ జీవితవ్యాపారము కనుక, యిందులో పనిచేయు రైతులుగాని వ్యవసాయ కూలీలుగాని పని నిలిపి సమ్మెలు చేయకుండునట్లుగా ప్రభుత్వము ముఖ్యంగా శ్రద్ధ వహించవలెను. అట్టి సమ్మెలను, ప్రభుత్వము ఎంతమాత్రము నిర్లక్ష్యం చేయరాదు. రైతులకు వ్యవసాయ కూలీలకు మధ్య ఉండే వ్యవహార సంబంధములను ప్రభుత్వము శాసించి కట్టుదిట్టము చేయవలెను. వ్యవసాయ కూలీల సమ్మెలు జరుగకుండా నివారించుటకు తగిన రీతిని కట్టుదిట్టం చేయవలెను. అందు నిమిత్తమై రైతులకు గిట్టుబాటైన ధరలను వారి పంట సరకులకు లభింపజేయవలెను. వ్యవసాయ కార్మికులకు సక్రమమైన కూలీరేట్లు లభింపజేయవలెను. ఇట్టి నిబంధనలను చేసిన అనంతరముకూడా వ్యవసాయము సాగకనే సమ్మెలు ప్రతిష్టంభనలు ఏర్పడేయెడల గ్రామసీమలందు వ్యవసాయము నిరాఘాటంగా సాగించుటకు ప్రభుత్వమే పూనుకోవలెను.

తుపాన్ అనంతరస్థితి ఎంతబీభత్సం ఉందో పైవారుగ్రహించడంలేదు

న॥ రంగాగారి ప్రకటనలపై విశ్వాసం కపోతే ప్రధాని స్వయంగా ఆ ప్రాంతాల పర్యటించాలని కళా వెంకట్రావుగారి హెచ్చరిక

...వాడ, నవంబర్ 6. ఆంధ్రదేశాన్ని ...లంగా ముంచెత్తిన తుపాను ప్రమా... గూర్చి అ. భా. కాంగ్రెస్ కా... శ్రీకళా వెంకట్రావుగారు ఇల్లా ...న చేస్తున్నారు.

...ఇటీవలి తుపాను చేసిన మృత్యుతాం...న్ని చూచి, దానివలన కలిగిన విధ్వం...న్ని చూసి నేను దిగ్భ్రమ చెందినాను. ...తలుచుకుంటే ఇప్పటికినావళ్ళు జల...న్నది. ఎన్ని ప్రాణాలు, ఎంత ఆస్తి ...తి అయినవో లెక్క లేదు. వ్యవసా...న్ని తిరిగి ప్రారంభించటానికి వీలు ...డా పనిముట్లు కూడా నాశనమయ్యా... ఈ పరిస్థితిని చక్కపరచటం అతి ...సాధ్యం. అన్ని విషయాలను పరిశీలించి ...ప్లాను ప్రకారం బాధితులకు సహా... ఏర్పాట్లు చెయ్యటమే కాకుండా, ...నమై పోయిన ఆర్థిక వ్యవస్థను తిరిగి ...ంచటం కూడా అత్యవసరం.

...ష్టాన్ని గూర్చిన వార్తలు అతిశయో...ని ఈమధ్య రాష్ట్రప్రధానిగారు చేసిన ...టనలు నాకు చాలా బాధకలిగిస్తు... కాంగ్రెసు వర్కర్లు చేసిన ప్రక...మీద, నాయొక్క - రంగాగారి మొ... ప్రకటనలమీద ఆయనకు నమ్మకం ...తే 7 వ తేదీన శాసనసభను వాయి... ఈ ప్రాంతాలకువచ్చి, పర్యటించి ...తులను స్వయంగా చూసి తెలుసుకో...ండని కోరుతున్నాను. తుపాను ప్రమా...ఎంత విషాదకరంగా పరిణమించిందో ...రు సరిగ్గా గ్రహించటంలేదు. ఊరకే ...తాత్కాలిక ఏర్పాట్లు చేస్తే సరిపోదు. ఏదో సాహసంగా దూరదృష్టితో శాశ్వతని వారణోపాయాన్ని ఆలోచించాలి. అసలు సంగతిని ప్రధానిమాసి, తెలుసుకున్న తర్వాత అటువంటి పని తప్పక చెయ్యగలరనే నా ఉద్దేశ్యం. నేను మద్రాసు వెళ్ళగానే వారికి స్వయంగా మూడు జిల్లాల్లోను చూసిన సంగతులన్నీ వివరపరచగలను."

కళావారు నిన్న సాయంత్రం ఇక్కడకు రాజమండ్రినుండివచ్చారు. ఆయనప్రతినిధులతో సహకారచయిన సభకు హాజరై, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం, జె. వి. పి. నివేదిక ఆమోదం మొదలైన విషయాలను గూర్చి చర్చించారు. తరువాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్ళి ఓబులరెడ్డి, శొమ్మ రెడ్డి సూర్యనారాయణ మున్నగు కాంగ్రెసువాదుల స్వాగతం అందుకున్నారు.

పండిట్ నెహ్రూ షష్టిపూర్తి

జన్మదినోత్సవాన్ని వైభవంగా జరుపుటకు సన్నాహాలు

బొంబయి, నవంబర్ 5: భారతప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, 60 వ జన్మదినవర్ధంత్సవమును వైభవోపేతంగా జరుపుటకు బొంబాయి కాంగ్రెసు భవనంలో సన్నాహాలు చురుకుగాజరుగుతున్నవి. కూపన్లు, రసీదులు కాంగ్రెస్ భవనానికి చేరాయి. విరాళాలకొరకు పెద్ద పెద్ద హోటల్ యజమానులవద్దకు వెడుతున్నారు. షష్టిపూర్తి ఉత్సవసమయాన వజ్రములు పొదిగిన అశోకస్థూపమును, పండిట్ నెహ్రూకు బొంబాయి పౌరులతరఫున బహూకరింపబడును. బొంబయి రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ, ఆహ్వానసంఘం, యీ వజ్రపగిత అశోకస్థూపమును భారతప్రధానికి బహూకరించును.

గురునానక్ జన్మ దినోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 5: "గురునానక్" జన్మదినోత్సవ సందర్భం సంప్రదాయం ప్రకారం జరిపే ఊరేగింపును సిక్కులు యీ వేళ జరుపలేదు. నిన్న ప్రదర్శనపై పోలీసులు కాల్పులుజరిపినందుకు, అసమ్మతిసూచకంగా సిక్కులు ఉత్సవాన్ని నిలిపి వేసినట్లు తెలుస్తున్నది.

నగరంలో పోలీసు బందోబస్తు తీవ్రంగా యేర్పాటుచేయబడింది. ఇంతవరకు గొడవలేమీ సంఘటనలు జరగలేదు. నిన్న పోలీసులతో సంఘర్షణజరిపినవారిలో 19 మందిని పోలీసులు నేడు అరెస్టుచేశారు. వీరిలో 11 మందిని నిర్బంధమునందుంచి మిగతా 8 మందపైనా కేసు రిజిస్టర్ చేశారు.

యీ వేళ మధ్యాహ్నం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సర్దార్ బాంతెరింగ్ ప్రసంగిస్తూ, సిక్కులంతా గురునానక్ ప్రబోధములను అనుసరించాలని ఉద్బోధించాడు.

భారతప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి కె. పి. యస్. మీనన్ మాట్లాడుతూ, గురునానక్ ఒక్క సిక్కులకే చెందిన వాడేగాదని, యావన్మందికి ఆయన గురువేనని ఆయన ప్రబోధాలను అంతా అనుసరించవలెనని అన్నాడు.

తెలుగుజిల్లాలలో తుపాను నష్టం

పట్నంలో సహాయసంఘం ఏర్పాటుకు సన్నాహం

చెన్నపట్నం, నవంబరు 6: డాక్టర్ కె. వి. స్వామిగారిట్లు వ్రాసిరి. గత మాసాంతంలో తెలుగుజిల్లాలను తుపాను తూటాడించి వదలిపెట్టింది. వేలాదిప్రజ నిరాశ్రయులూ నిరాధారులూ అయిపోయారు. ఈ ఆపత్తులో వారికి తోడ్పడటం ఇతర తావులున్న ఆంధ్రులందరి విధి. ఈ ఉద్దేశంతో చెన్నపట్నంలో తుపాను బాధితుల సహాయార్థం నిధి వసూలుచేసేందుకు ఒక సహాయసంఘం ఏర్పాటుచేసే ఉద్దేశంతో ... సాయంకాలం ... చెన్నపురి ఆంధ్ర మహాసభ భవనంలో ఒక సమావేశం ఏర్పాటుచేయుటకైనది. పట్నంలోని ఆంధ్ర సోదరులెల్లరు పాల్గొనవలెనని కోరుచున్నాను.

నిధి వసూలుకు స్వచ్ఛందంగా పనిచేసేవారు ... రావలెనని కోరుచున్నాను.

కీ. శే. కానూరి హేమాంబర దాసుగారు

మదరాసు, నవంబరు 6: కానూరి హేమాంబర దాసుగారు తుపాను గాలి దెబ్బతిని ఈ నెల 3 వ తేదీన ముంజులూరులో కాలధర్మము పొందిరి. శ్రీ దాసుగారి జన్మస్థానము కృష్ణా జిల్లా కొత్తపురం. జీవనార్థమై వీరు వ్యవసాయార్థము ముంజులూరు వచ్చియుండిరి. దాసుగారు కళాప్రియులు, హరికథకులు, నటకులు, చంద్రసృష్టి నాటకములోని "చంద్రకేతు" రామదాసులోని "అహ్మక్ షా" పాత్రలకు వీరు చాల పేరుపొంది యుండిరి. హాస్యరసము నందు వీరు మంచి ప్రవేశము గలవారు గనుక పెద్దపెద్దల మన్ననల నందగలిగిరి. దాసుగారు సరసులు, మిత్రప్రియులు నడిమి వయసుననే సంభవించిన వీరి మరణము భార్యాపుత్రులకును, బంధు మిత్రులకును తీరని విచారము. ఆంధ్ర నాటక రంగమున ఒక చక్కని నటకుడు లోపించినాడు.

ఒ. వి.

ఆఫ్రికన్లు స్వపరిపాలన పొంది తీరుతారు

(1 వ పేజీ తరువాయి)

కానివారందరు ఏకమైనగాని ఆఫ్రికన్లకు విముక్తి చేకూరదని ఆయన చెప్పెను. ఐక్య రాజ్యసమితి దాదాపు ఏకగ్రీవముగా చేసిన నిర్ణయమును ద॥ ఆఫ్రికా తిరస్కరించుట 'అవమానకరమైన' విధానమని సింగుగారనిరి. వైరుతి ఆఫ్రికాను దక్షిణ ఆఫ్రికా కలుపుకొన్నదని యని ఆయన చెప్పెను. ప్రస్తుత సమయమున వలసరాజ్యముల దాసులుగానున్న వెనుకబడినవారికి రాజకీయాభివృద్ధి చేకూర్చుటలో ఐక్యరాజ్యసమితి ముఖ్యపాత్ర వహించవలెనట నిశ్చయమని సింగుగారనిరి. స్వపరిపాలనకై ఆఫ్రికన్లు, ఆసియాప్రజలు గావించుచున్న పోరాటమువలన యావత్ప్రపంచము సానుభూతి కలిగియున్నారని ఆయన చెప్పెను. ద. ఆఫ్రికా భారతీయుల సమస్యాపరిష్కారమునకై రౌండుటేబిలుసభ జరుపు సూచన తనకు అంగీకారమని సింగ్ గారనిరి. ఇందువల్ల మలాన్ ప్రభుత్వమునకు హృదయ పరివర్తన కలుగకపోయినను నేరస్థులెవ్వరో ప్రపంచమునకు మరియొకసారి వ్యక్తమగునని.

ఆఫ్రికా ప్రభుత్వ వైఖరివల్ల భారతీయులు పాకిస్తానులుగూడ నష్టపడుచుండుట చేత, ఆఫ్రికా భారత సమస్యపై పాకిస్తాను భారతదేశములు ఎల్లప్పుడు ఏకముగా నుండునని సింగ్ గారు ఆశించిరి.

ప్రస్తుతము రాజ్యాంగ సంబంధములను, వాణిజ్య సంబంధములను పునరుద్ధరించుటవల్ల యెట్టి ప్రయోజనము కలుగదనియు ఆయన చెప్పుచు ఈ విషయము రౌండు టేబిలు సభ ఫలితములు తెలియువరకు ఆగవలెననిరి.

శ్రీ సి. సత్యనారాయణ రావుగారికి నవంబరు 24 వరకు శెలవు ఇచ్చిరి.

శ్రీ ఎ. యం. టి. యస్. ... ను ... శ్రీ జె. సుబ్బారావును ... గా నియమించిరి.

పెట్రోలుసరఫరా మనఅంతర్జాతీయ ఆర్థిక ప్రతిపత్తిపై ఆధారపడి వుంది

ఆంధ్రరాష్ట్ర మోటారు యూనియన్స్ కాంగ్రెస్ 5 వ మహాసభలో శ్రీ గోపాలరెడ్డిగారి వివరణ

విజయవాడ, నవంబర్ 6: మద్రాసు ప్రభుత్వపు సాలువారి పెట్రోలు కోటా కరలక్షల గాలన్ల నుండి 66లక్షలకు, ఇప్పుడు 48 లక్షలకు తగ్గించబడిందని రాష్ట్ర ఖజానా, రవాణాశాఖలమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గతసాయంత్రం ఇక్కడ వెల్లడించారు. రాష్ట్రంలో 6 వేలబస్సులకు 9 వేల లారీలకు, 25 చిన్నకార్లకు పెట్రోలు సప్లయి కావలసివున్నదని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రరాష్ట్ర మోటారు యూనియన్ కాంగ్రెసు 5 వ సమావేశమును ప్రారంభిస్తూ, పెట్రోలు సప్లయి పరిస్థితి ఇండియా యొక్క అంతర్జాతీయ ఆర్థిక ప్రతిపత్తి మీద, స్టెర్లింగు డాలర్ మారకం కోటామీద ఆధారపడి ఉన్నదని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు తెలియజేశారు.

బ్రిటన్‌లో మాదిరిగా డీసెల్ బస్సులను ఉపయోగించవలసిందనీ, అవి చాలా చవుకగా తేలిపోతాయనీ ఆయన మోటారు రవాణా దార్లకు సలహా యిచ్చారు.

సమావేశం జయప్రదం కావాలని కాంక్షిస్తూ రాష్ట్రపతి డా॥ పట్టాభి, భారత తంతి, తపాలాశాఖామంత్రి రాఫీ అహ్మద్ కిద్వాయ్, రైల్వే శాఖ ఉపమంత్రి కె. సంతానం, మద్రాసు మంత్రులు డా॥ టి. ఎస్. ఎన్. రాజన్, సంజీవరెడ్డి, కె. చంద్రమౌళిగార్లు సందేశాలు పంపించారు.

అ. భా. మోటారు యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. ... లోత్రే (నాగపూరు, సభాధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వల్లభనేని కుటుంబరావుగారు సభికులకు, అధ్యక్షునికి స్వాగతం చెబుతూ, ఆంధ్రరాష్ట్ర యూనియన్ కాంగ్రెసు 1944 లో స్థాపించబడిందనీ, బస్సు కంపెనీలలో పోటీలు లేకుండా చేయుటానికి, ప్రజల కష్టసుఖాలను గమనించి ఏకముఖంగా సౌకర్యాలు కలిగించటానికి, ఈ యూనియన్ కాంగ్రెసు స్థాపించబడిందనీ, చెప్పారు. బస్సుకంపెనీలకు ఎన్నోవిధాల సహాయం చేసిన రాష్ట్రపతి పట్టాభిగారికి, కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారికి, సభా ప్రారంభకులు శ్రీ గోపాలరెడ్డిగారికి, ఆయన కృతజ్ఞత వెల్లడించారు. సంఘ స్థాపకులైన శ్రీ యన్నమ్రాడి రామబ్రహ్మంగారు నేటివరకూ చేసిన సేవను ఉగ్గడించారు. పెట్రోలును ఇతోధికంగా సరఫరా చెయ్యాలనీ, స్పేరు బస్సుల మీద పన్నులు తొలగించి ప్రజలకు తక్కువరేట్లకే ప్రయాణం లభ్యమయ్యేట్లు చేయాలనీ ప్రభుత్వమును కోరారు.

అధ్యక్షులు లోత్రే మాట్లాడుతూ, మదరాసు ప్రభుత్వం బస్సు ట్రాన్సుపోర్టును జాతీయం చేయాలని తలపెట్టుట సముచితం కాదనీ, ఇతర భారత రాష్ట్రాలలో కలిగిన అనుభవం గుర్తుంచుకుని ఈ నైఖరిని సవరించుకోవాలనీ, ప్రభుత్వము దేనిని సంకల్పించినా అది వ్యాపారస్థుల సహకారం వల్లనే జయప్రదం అవుతుందనీ, చెప్పారు.

సభాప్రారంభంలో మహాత్మాగాంధీ, కొండా వెంకటప్పయ్యగార్ల స్మృతిసంతాప తీర్మానాలను సభవారు ఆమోదించారు.

నెహ్రూ పర్యటన సమాప్తం

(12వ పేజీ చూడుడు)

సాన్నిధ్యం మనకందరికీ ఒక నూతన గౌరవత్వాన్ని ఆపాదించింది. మానవజాతి తన ఆశలన్ని ఏ వ్యక్తిమీద పెట్టుకొని ఉన్నదో, ఆ లోకాదాయుడైన ఈ మహా తేజస్వికి మనమందరమూ వినయ వినమితుల మై మనసారా స్వాగత మిస్తుముగాక!

అర్థం, ఆయుధాలు, అభయాలు మన దగ్గర సంజాయి పొవడానికే నెహ్రూ వస్తున్నారని మనలో అనుమానస్థులు కొందరు ... మురకటించుకొని గొణుగుచున్నారు. కాని అభయం ఇవ్వమనిగాని కాగితాలమీద సంతకాలు చేయమనిగాని అడగటానికి పండిట్ నెహ్రూ ఇక్కడికి రాలేదు. అయితే, పండిట్ నెహ్రూ మన వద్ద యాచిస్తున్నది ఒకటిమాత్రం అడుక్కుంటున్నాని నిస్సంశయంగా చెప్పవచ్చును. అది ఏమంటే, మానవజాతి తన సంకుచితత్వాన్ని విడనాడి మంచి చెడుగుల గుణదోషములను వివేకించి చూడగల బుద్ధినైశిత్యము ను ప్రపంచ శాంతి సామరస్యాలకై తపించే హృదయ వైశాల్యాన్ని అలవరుచుకోవాలని; ఇదే మనకడ ఆయన కోరుతున్న హామీ, అభయము."

హోవెలు అభయాలు సరించిన ఈ వ్యాఖ్యానం తక్కిన పత్రికలన్నిటిలోను పడిన వ్యాఖ్యానాలకు మచ్చుసంకగా ...

గ్రహించవచ్చును. పండిట్ నెహ్రూ ఈ 25 రోజుల పర్యటనలో సుమారు 100 ఉపన్యాసాలు చేశారు. ఈ ఉపన్యాస పరంపరలో ఆయన భారతదేశ జాతీయ అంతర్జాతీయ విధానములను నిర్మొహమాటంగా అసందిగ్ధంగా వివరించి చెప్పెను.

అనేకమంది ప్రముఖ అమెరికన్లు పండిట్ నెహ్రూను వ్యక్తిగతంగా కలుసుకొని అంతర్జాతీయ రంగంలో భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని ప్రశంసించిరనీ, ఎన్ని కష్టాలువచ్చినా ఈ విధానాన్ని విడనాడవద్దని పండిట్ నెహ్రూను ప్రోత్సహించిరనీ తెలియుచున్నది.

ఆసియా జీవనప్రమాణములను అభివృద్ధి చేయడం పాశ్చాత్యదేశాల విధి అని, పరార్థమేగాక స్వార్థంకూడా ఇందులో కలిసివస్తుందనీ పాశ్చాత్య దేశాలకు నెహ్రూ నచ్చచెప్పడానికి ప్రయత్నించెను. ఆసియాలో ఇప్పుడు ప్రధానంగా చేయవలసిన పనులురెండు ఉన్నవి:— ఒకటి, పారతంత్ర్య నిర్మూలనం; సర్వజాతి సమతాస్థాపన; ఐహికాభివృద్ధి. మొదటి అంశంగురించి మాట్లాడినప్పుడెల్లా, ఆసియా స్వాతంత్ర్యోద్యమాన్ని అణచడం పాశ్చాత్యదేశాల తరం కాదని నెహ్రూ నిర్మొహమాటంగా నొక్కి చెబుతూవచ్చెను. కాని రాజకీయ స్వాతంత్ర్యమే పరమార్థం కాదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యం వ్యర్థంఅనికూడా ఆయన విస్పష్టపరచెను. దయా భిక్షములను యాచించడానికి వచ్చే అభ్యాగతులను రోజూ చూస్తూఉండే అమెరికన్లకు నెహ్రూ చాలా వింత వ్యక్తిగా కనిపించాడు.

దయా ధర్మార్థంగా సహాయం అడగడానికి తానురాలేదనీ ఉభయులకు లాభకరమైన షరతులమీద ఈ సహాయం జరగాలిఅనీ. పండిట్ నెహ్రూ చెప్పడంచాలమందికి చెవులకు కొత్తగా వినిపించింది. భారతదేశం ఆత్మగౌరవంగల దేశం! ఇతరులకద్ద దయా ధర్మభిక్షలు వేసడం భారతదేశం ఇంతవరకు నేర్చుకోలేదు పండిట్ నెహ్రూ తన ఉపన్యాసాలలో విస్పష్టంచేసిన మరో విషయం ఇది:— ప్రపంచశాంతి సుస్థిరంగా నిలవాలంటే, మానవజాతి ఐహికాభ్యుదయంతో పాటు ఆధ్యాత్మికాభ్యుదయంకూడాసాధించాలి. ఒక కాలు ముందుకూ ఒక కాలు వెనక్కూ లాగుతూ ఉంటే ప్రయోజనం లేదు.

భారతదేశంగురించి మాట్లాడుతూ, భౌగోళికంగా ఇండియా చాలా కీలకమైన స్థానంలో ఉన్నదనీ, భారతదేశం ఆసియాలోను అంతర్జాతీయ రంగంలోను ఇష్టమైనా కాకపోయినా గురుతరబాధ్యత వహించక తప్పదనీ పండిట్ నెహ్రూ చెప్పెను. ప్రపంచంలో పారతంత్ర్యం ఎక్కడ ఏ రూపంలో కనిపించినా దానిని రూపుమాపడానికి భారతదేశం దీక్షవహించి యున్నదనికూడా ఆయన హెచ్చరికచేసెను.

పండిట్ నెహ్రూ ఎక్కడికి వెళ్ళినా, అసంఖ్యాకంగా శ్రోతలను ఆకర్షించెను. ప్రవేశరుసుము ఎంత ఉన్నా లెక్కచేయకుండా వేలాదిగా జనం ఆయన్ని చూడడానికి ఎగబడ్డారు. విందులలోను ఉపన్యాససభలలోను అసలుచోట చాలక అతిథులకు హాళ్లలోనే పక్కగదులలోను సీట్లు ఏర్పాటుచేయవలసి వచ్చింది.

ఇండియా పాకిస్థాను సమస్యల సామ్య పరిష్కారము

పండిట్ నెహ్రూరాకు పాకిస్థాను ప్రధాని సవాలు

కరాచీ, నవంబరు 4: అమెరికాలో సాన్‌ఫ్రాంసిస్కో నగరమందు పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారు గత బుధవారమునాడు చేసిన ఉపన్యాసమును విమర్శించుచు పాకిస్థాను ప్రధాన మంత్రియగు లియాకతాలీఖానుగారు నెహ్రూ చెప్పిన విషయములు అమెరికనులకు పాకిస్థాను విషయమై దురభిప్రాయములను కలుగజేయుచున్నవని చెప్పుచు ఇట్లనిరి:-

సాన్‌ఫ్రాంసిస్కో ఉపన్యాసమందు పండిట్ నెహ్రూ ఇట్లు చెప్పెను. పాకిస్థానకు ఇండియాకు మధ్యనున్న వివాదములను సౌమ్యంగా పరిష్కరించుకోవలెనని నేను పాకిస్థాను ప్రభుత్వమునకు తెలియజేసితిని కాని, పాకిస్థాను ప్రభుత్వమువద్ద నుండి నాకింకను ప్రత్యుత్తరము రాలేదు. సైనిక వ్యవహారచర్య జరపవలసినదిగా పాకిస్థానులోని ప్రముఖులకోరిక ప్రబలముగా నున్నది.

ఈ విధముగా అమెరికాలో నెహ్రూ ఉపన్యసించుటవల్ల అమెరికనులకు పాకిస్థాను విషయమై పండిట్ నెహ్రూ దురభిప్రాయములను కలుగజేయుచున్నారు. ఇండియా పాకిస్థానల మధ్యనున్న వివిధ సమస్యలనన్నింటిని సౌమ్యంగా పరిష్కరించవలెననియే పాకిస్థాను ప్రభుత్వం కోరినది. కాని పాకిస్థానుకు ఇండియా ప్రభుత్వము వ్రాసినదనియు, అందుకు పాకిస్థాను ప్రభుత్వము ప్రత్యుత్తరము వ్రాయలేదనియు నెహ్రూ చెప్పెనేగాని అట్టి లేఖయేదియును ఇండియా ప్రభుత్వమువద్దనుండి నాకు చేరలేదు. బహుశః అమెరికాకు బయలుదేరి పోవుటకు ముందు పండిట్ నెహ్రూగారు తూర్పు పంజాబు రాష్ట్రములో చేసిన యుపన్యాసమునుగూర్చి ఆయన ప్రస్తావించుచున్నాడేమో. భారతదేశముపై దండెత్తుటకు సిద్ధముగానున్న శత్రురాజ్యము పాకిస్థాను అని పండిట్ నెహ్రూ ఆ ఉపన్యాసములలో చెప్పియుండెను. అవిధంగా తన ఉపన్యాసములు వినుటకువచ్చిన ప్రజలలో పాకిస్థానుయెడలనిగోప్యభావమును రేచ్చగొట్టెను.

గిల్గిటువద్ద సెప్టెంబరు 25 తేదీని నేను చేసిన యుపన్యాసమందు భారతదేశముతో యుద్ధం చేయవలెననే సంకల్పం పాకిస్థానుకు లేదనియు, అట్టి సంఘర్షణ ఉభయదేశాలకు అపాయకమనియు స్పష్టముగా చెప్పియుంటిని. ఇండియాకు పాకిస్థానుకు మధ్య మూడే మూడు ముఖ్య వివాదములు కలవు. (1) కాశ్మీరు (2) పంజాబురాష్ట్ర కాల్వనీరు తగాదా (3) కాందిశీకుల ఆస్తులపరిష్కారము. కాశ్మీరు విషయములో వ్యవహార సారాంశము స్పష్టముగా కన్పించుచునే యున్నది. కాశ్మీరులో జనవాక్య నిర్ణయము జరుగవలెననియు, తద్వారా కాశ్మీరుసంస్థానము ఇండియాలో చేరవలెనో, పాకిస్థానులో చేరవలయునో నిర్ధారణ కావలెను. ఇందుకు ఉభయదేశాలు అంగీకరించినవి. ఈఒప్పందమును అమలుపరచుటకు వీలు లేకుండా ఇండియా గవర్నమెంటు అనేక అప్రస్తుత వ్యవహారాంశములను పైకి లేవదీసినది.

కాశ్మీర్ వివాదమును పరిష్కరించుటకై అయిక్యరాజ్యసమితిచే నియమింపబడిన కమిటీ చిక్కులను తొలగించుటకు చాలా ప్రయత్నించెను. కాని, సాధ్యంకాక మధ్యవర్తిత్వము వహించుటకు అడ్మిరలు నిమిట్జుగారిని నియమింపగోరెను. ఈ సలహాను అమెరికా ప్రెసిడెంటు ట్రూమనున్ను, బ్రిటిష ప్రధాని అట్లీయున్ను ఆమోదించిరి. అందుకు పాకిస్థానుకూడా అంగీకరించెను. కాని భారతప్రభుత్వము అంగీకరించలేదు.

కాబట్టి సామ్యంగా ప్రశాంతంగా వ్యవహార పరిష్కారం కావలెననేకోరిక పండిట్ నెహ్రూకు ఎంతవరకు కలదో ఇందువల్ల విదితము కాగలదు. కాశ్మీరములోనుండి భారతప్రభుత్వ సేనలను పూర్తిగా తొలగించినచో, అప్పుడు కాశ్మీరులో నిష్పాక్షిక జనవాక్య నిర్ణయం జరుగగలదు. ఆ ప్రకారంగా భారతప్రభుత్వం తన సేనలను తొలగించితే భారతప్రభుత్వముయొక్క సంకల్పశుద్ధి విదితము కాగలదు. పాకిస్థాను ప్రభుత్వంకూడా అదేతీగానే తన సేనలను కాశ్మీరునుండి తొలగించుటకు సిద్ధముగా నున్నది.

అ. భా. ఉత్పత్తిదారుల సంఘ కేంద్రమండలి సమావేశం

బొంబాయి, నవంబరు 5: అ. భా. ఉత్పత్తిదారుల సంఘపు కేంద్రమండలి నవంబరు 12, 13 తేదీలలో హైదరాబాదులో సమావేశమగుచున్నది. మేజర్ జనరల్ చౌదరి సభను ప్రారంభిస్తారు. కేంద్ర, సంస్థాన ప్రభుత్వాల పారిశ్రామిక సంస్థలను సంఘటిపరచటం, ఉత్పత్తి సామర్థ్యము, హైదరాబాదు ఆర్థికస్థితి మొదలైన విషయాలను వారు చర్చిస్తారు.

కీలక పదార్థాల ఎగుమతిపై అమెరికా నిషేధం

సోవియట్ రాజ్యకూటానికి అందరాదని ఉద్దేశ్యం

వాషింగ్టన్, నవంబర్ 4: రష్యాకు, దాని సన్నిహిత దేశాలకూ అందకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో అమెరికా ప్రభుత్వం తన దేశంనుంచి వచ్చే కీలక పదార్థాలన్నిటి ఎగుమతులమీదనూ తీవ్ర నిర్బంధాలను విధించింది. కీలక పదార్థాలంటే సోవియట్ యుద్ధసన్నాహాలకు ఉపయోగపడే పారిశ్రామిక వస్తువులన్నీ అని అమెరికన్ ప్రభుత్వం వివరించింది.

ఇంతవరకు ఈ నిర్బంధాలు యూరపుకూ, మధ్యధరా సముద్రతీర దేశాలకూ వచ్చే ఎగుమతులకు మాత్రమే అన్వయించేవి. కాని ఈకొత్త శాసనాన్నిపట్టి కెనడా తప్ప మిగిలిన దేశాలన్నిటికీ కూడా ఇవి అన్వయించగలవు. కమ్యూనిస్టు చైనాకూ, దక్షిణ అమెరికా దేశాలకూ ఇది ముఖ్యంగా అన్వయిస్తుంది.

విస్కాన్సిన్ విద్యాకేంద్రసందర్శనం

నెహ్రూకు ప్రముఖుల స్వాగతం

మాడిసను (విస్కాన్సిను), నవంబరు 4: అమెరికా సంయుక్త రాష్ట్రములలో విస్కాన్సిను విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశమునందు పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారు తమ అమెరికా పర్యటనమందలి కడపటి దినమును గడపెను. ఈ విశ్వవిద్యాలయమునందు వ్యవసాయశాస్త్రము జీవరసాయనశాస్త్రము ప్రత్యేకాభిమాన విద్యలుగా నేర్పబడుచున్నవి. మెండోటా సరస్సువద్ద నున్న ఒక ఎత్తయిన పర్వతము మీద ఆ రెండుశాస్త్రముల అధ్యయనము కొరకై పెక్కు నిర్మాణములు కలవు. ఈ విశ్వవిద్యాలయములో 50 మంది భారతీయ విద్యార్థులు కలరు. వీరిని నెహ్రూ పండితుడు ప్రత్యేకంగా కలిసికొనుటకు అచటికి వెళ్లెను. గతరాత్రి నెహ్రూగారు "రిజ్బాగ్లు హోటలు"లో మకాము చేసెను. ఆ హోటలులో నుండి చూస్తే క్రిందనున్న సరస్సుకన్నుల పండువుగా కన్పించుచుండెను. నెహ్రూగారి అమెరికా పర్యటనమంతటిలోను ఇంతటి రమ్యమైన, మనోహరమైన ప్రదేశమును చూచియుండలేదు. పండిట్ నెహ్రూగారి పాతకాలపు మిత్రుడగు ప్రొఫెసరు ఫిలో యం. బక్కుగారు నెహ్రూగారికి ఇచట స్వాగతమిచ్చిరి. విశ్వవిద్యాలయ ప్రెసిడెంటు ఎడ్విను బి. ఫ్రెడ్‌గారుకూడా నెహ్రూగారికి స్వాగతమిచ్చిరి.

కృషకుల జీవితవికాసమును పరిశీలించుటకును వ్యవసాయవిషయమును పరిశీలించుటకును ఇచటగల క్షేత్రమును నెహ్రూ సందర్శించెను. అచటినుండి విస్కాన్సిను యూనియనుశాలకును, విశ్వవిద్యాలయ క్రీడారంగములకును వెళ్లెను. అచటనే 8 వేలమంది విద్యార్థులు సమావేశమైరి. హాలుకు వెలుపల 3 వేలమంది విద్యార్థులు చేరిరి. శబ్దవిస్తరణ యంత్రములద్వారా హాలులో నెహ్రూ ఇచ్చిన ఉపన్యాసమును వారు వినగల్గిరి.

విశ్వవిద్యాలయ గవర్నరగు ఓస్కారు రెన్నిబాగ్‌గారు పండిత నెహ్రూకు సభలో స్వాగతమొసంగుచు భారతదేశమునకును విస్కాన్సిను రాష్ట్రమునకును సమానమైన లక్షణములు కొన్నికలవనిరి. నెహ్రూగారి అమెరికా పర్యటనమునందు మాడిసనుకు విచ్చేయవలెనని సంకల్పించినందుకు వారికి మా కృతజ్ఞతాభివందనములు.

భారతీయుడైన యొకరు నెహ్రూ మెడలో పూలమాలవేసి భారతీయాచారమును అనుసరించి సత్కరించెను. "జనగణమన" అను జాతీయగీతము పాడబడెను. అటుపిమ్మట పండిట్ నెహ్రూ హాలులోని బాల్కనీలోనికి వెళ్లి విద్యార్థుల యెదుట ఇట్లు ఉపన్యసించెను.

నా అమెరికా పర్యటనలో ఇదియే కట్టకడపటి ఉపన్యాసం. భవిష్యత్తు అంతయును యువకులైన విద్యార్థుల హస్తగతమై యున్నది. అట్టి భవిష్యద్భవ్యమునకు విద్యార్థులు సంసిద్ధులు కావలెను. వేర్వేరు దేశాలవారిని వేర్వేరు జాతులవారిని విశ్వవిద్యాలయ శిక్షణాకాలంలో కలిసికొని పరస్పరము గ్రహించవలెను. అనేక యితరదేశాల విద్యార్థులతో సహవాసావకాశములను యీ విశ్వవిద్యాలయం కల్పించినది.

నూతన రాజ్యాంగంలో మదరాసు అసెంబ్లీ

నియోజక వర్గములు గూర్చి మంత్రివర్గపు చర్చ

మదరాసు, నవంబరు 5: నేడు ప్రధాని శ్రీ పూసపాటి కుమారస్వామిరాజా అధ్యక్షతను జరిగిన మంత్రివర్గ సమావేశములో నూతన రాజ్యాంగము క్రింద మదరాసు అసెంబ్లీలో ఎంతమంది సభ్యులు వుండవలెనను విషయము చర్చించినట్లు తెలియుచున్నది.

నూతన రాజ్యాంగము క్రింద 75 వేల జనమునకు ఒక సభ్యునికి తగ్గకూడదు. కాని శాసనసభలో సభ్యత్వము ఎంత వుండవలెనని నిర్ణయించుకొనుటకు రాష్ట్రమునకు స్వాతంత్ర్యముండును. ప్రస్తుతపులెఖ్ఖ క్రింద లక్షకు ఒకరుచొప్పున మదరాసు శాసన సభాసభ్యుల సంఖ్య 500 వరకు వుండగలదు. వీలుఅయినంత హెచ్చు సభ్యత్వము వుండవలెనను అభిప్రాయము బలముగా వున్నట్లు తెలియుచున్నది. ఈ విషయమై మంత్రివర్గము అంత్య నిర్ణయము ఏమీచేయక ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమై ఆంధ్రరాష్ట్ర తీర్మానముచచ్చువరకు వాయిదా వేసిరి.

మరల 12వ తేదీన ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును చర్చించుటకు మంత్రివర్గము సమావేశమైనప్పుడు నియోజకవర్గముల విషయముకూడ చర్చకు రాగలదని తెలియుచున్నది.

జమీందార్లకు పరిహారం

వెంటనే సగంమొత్తం చెల్లించడానికి నిర్ణయం

మదరాసు, నవంబర్ 5: జమీందారీ రద్దుచట్టముక్రింద ప్రభుత్వం స్వాధీనపరచుకొన్న జమీందార్లకు వెంటనే పరిహారమును మొత్తమునుండి 50% అడ్వాన్సుగా ఇవ్వవలెనని మద్రాసు మంత్రివర్గము నేడు ప్రధాని కుమారస్వామిరాజాగారి అధ్యక్షతక్రింద సమావేశమై నిర్ణయించిరి.

మరియు జమీందార్లకు చెల్లించవలసిన పరిహారము మొత్తము 12½ కోట్లకు తగ్గకుండునట్లుగాను ప్రాతిపదిక మొత్తమును పెంచుటకూడ మంత్రివర్గము నిర్ణయించినది.

ప్రస్తుత చట్టముక్రింద జమీందార్లకు చెల్లించవలసిన పరిహారము షుమారు 8 కోట్లు అవుచుండెను. కాంగ్రెసు హైకమాండువద్దకు జమీందార్లరాయబార ఫలితముగా అప్పట్లో మదరాసుమంత్రివర్గ పరిహారము 12½ కోట్లకు తగ్గదని హామీ ఇచ్చియుండెను. ఆ హామీని అమలుజరుపుటకు గాని ప్రభుత్వము ఇన్నాళ్లుగా మార్గాంతరములను అన్వేషించుచుండెను.

ఈ రెండు నిర్ణయముల అనుసరించి అవసరమగు సవరణలు జమీందారీ రద్దుచట్టములో చేయుదురు.

కర్ణాటకరాష్ట్ర నిర్మాణం

మైసూరు కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానము

బెంగుళూరు, నవంబరు 5: "మైసూరు మహారాజా అధిపత్యమున, మైసూరుతో కూడిన కర్ణాటకరాష్ట్ర నిర్మాణము వాంఛనీయము. భారత రాజ్యాంగ నిర్మాణ చట్టము నిర్వచించిన పద్ధతి ననుసరించి ఈరాష్ట్ర నిర్మాణము జరుగవలెను" అను తీర్మానమును మైసూరు సంస్థానకాంగ్రెస కార్యవర్గమువారు నేటిరాత్రి 8 గంటల దీర్ఘ చర్చానంతరము ఆమోదించిరి.

మైసూరుతోకూడిన కర్ణాటక రాష్ట్రము నిర్మించుట కింకను సమయము రాలేదని, ఈ సమస్య భారత రాజ్యాంగచట్టములో నిర్వచించిన పద్ధతి ననుసరించి పరిష్కరింపవలెనని తెలుపు తీర్మానమును యితరుల మైసూరు ప్రజాప్రతినిధిసభవారు కాంగ్రెసుపార్టీ ప్రతిపాదనపై ఆమోదించిరని పాఠకులకు జ్ఞాపకముండును. సంస్థాన కాంగ్రెసు కార్యవర్గ తీర్మానము ప్రజాప్రతినిధిసభ అభిప్రాయమునకు విరుద్ధముగా నున్నదని చెప్పుచున్నారు.

సిక్కులు హిందువుల పక్షపాతులే

మాస్టరు తారాసింగ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 5: గురు నానక్ జన్మదినోత్సవ సందర్భంలో 60 వేలమంది సిక్కుల సమక్షంలో మాట్లాడుతూ ప్రఖ్యాత అకాలీసిక్కు నాయకుడు మాస్టరు తారాసింగు సిక్కులకు హిందువులపట్ల ఎట్టి ద్వేషభావము లేదనీ, దేశ పరిపాలనలో వారు తమ న్యాయమైన హక్కులను మాత్రమే కోరుచున్నారనీ అన్నారు.

దేశ క్షేమంకొరకు హిందువులు, సిక్కులు కలిసి ప్రశాంతంగా జీవించాలనీ, ఉభయవర్గాలమధ్య చీలికలు ఉభయపక్షాలకు హానికరములనీ, సిక్కులకు ప్రభుత్వాన్ని క్షోభపెట్టే ఆలోచన లేదనీ, సిక్కులకు చేసిఉన్న వాగ్దానాలను ప్రభుత్వం చెల్లించాలనీ, బ్రిటిషువారు కోరినట్లు సిక్కులు ముస్లిములతో చేరక సిక్కువారు తమ దేశం మీదా, హిందువులమీదా గల ప్రేమ వ్యక్తం చేసుకొన్నారనీ మాస్టరు తారాసింగు అన్నారు.

ఉద్యోగవార్తలు

మదరాసు, నవంబరు 5: శ్రీ టి. వేదాంతం నవంబరు 6 నుండి 20 వరకు అడిషనల్ ట్రెజరీ డిప్యూటీ కలెక్టరుగా నియమించబడిరి.

స్థానిక పాలన అసిస్టెంటు కార్యదర్శి శ్రీయస్. శివస్వామి అయ్యరుకు నవంబరు 7 నుండి 3 వారములు అదనముగా శలవు మంజూరుచేసిరి.

రేడియో ప్రోగ్రాములు

నవంబరు 8 మంగళవారం

మద్రాసు (ఎ)

7-0 స్వాగతము; 7-30 ఎ. రామమూర్తి అయ్యర్; 8-15 ఉదయ సంగీతము (రి); 8-30 'బి' వలె; 1-0 'బి' వలె; 1-40 సినిమా సంగీతము (రి); 2-10 'బి' వలె; 2-45 కదంబము (రి); 5-30 ఎస్. జానకి. వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు వగైరా; 6-20 టి. ఎ. సంకర్రామయ్యర్; 7-30 గీతమంజరి (రి); 7-45 తిరుచి వలె; 9-15 వీణ: గోటువాద్యం; 9-30 'బి' వలె; 10-0 వాద్యసంగీతం (రి).

మద్రాసు (బి)

7-0 వార్తలు; 7-15 చూడామణి (రి); 8-30 ఉదయ భాగ్యం; 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మిడిల్ స్కూళ్లకు; 1-0 మహిళామండలి; 1-50 వార్తలు; 2-0 సారంగి: నిలయ విద్వాంసుడు; 2-15 హైస్కూళ్ళకు; 4-0 ఎలిమెంటరీ స్కూళ్ళకు; 4-30 'ఎ' వలె; 5-30 'ఎ' వలె; 6-20 సాయం సంగీతం (రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 వార్తలు; 7-15 రాష్ట్రపరిపాలనా విషయములు — మద్రాస్ ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికపై ప్రసంగము; 7-45 'ఎ' వలె; 9-30 టి. పుట్టుస్వామయ్య; 10-0 'ఎ' వలె.

విజయవాడ

7-0 వార్తలు; 7-15 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (రి) 7-30 షేక్ చినమౌలా సాహెబ్ నాదస్వరం. 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 నకుమంచి సాంబశివరావు 12-30 మిడిల్ స్కూల్లకు 1-0 తారాపథం (రి) 1-40 వాద్యసంగీతము (రి) 1-50 వార్తలు 2-0 గానసుధ (రి) 2-15 హైస్కూళ్ళకు 4-0 ఎలిమెంటరీ స్కూళ్ళకు 5-30 షేక్ చినమౌలా సాహెబ్ 6-10 స్థానిక ప్రకటనలు వగైరా, 6-20 గీతమంజరి (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఈమని వెంకటసుబ్బారావు: వీణ, 6-45 పురందరదాస కీర్తనలు నిలయ విద్వాంసులు, 8- ఓ పువ్వు పూసింది. రచన, చలం 8-30 నకుమంచి సాంబశివరావు 9-30 చిత్రవాణి (రి).

హైద్రాబాద్

7-30 గీతాపఠనం. పండిట్ రామనివాసశర్మ, 7-45 భగవాన్‌రావు భజన, 8-20 గీతాపఠనం కె. వి. ఎన్. శాస్త్రి, 8-35 భజనావళి, 8-50 వార్తలు, 9-15 హమీదుద్దీన్, 12-30 స్త్రీనాయక 1- నవోదయం (రి) 1-40 గానసుధ (రి), 1-50 వార్తలు 5- మహిళా కార్యక్రమం 5-40 భగవాన్‌రావు భజన, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7- వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 హైదరాబాదులో కేంద్రాలు కొండాపురం ఎ. వీరభద్రరావుగారి ప్రసంగం, 7-55 భగవాన్‌రావు భజన 8-30 తాజ్యాన్ సుల్తానా గీత్, 8-40 భగవాన్‌రావు-భజన 8-50 భానుమతి (రి), 9-15 ప్రాయశ్చిత్తం ఏ. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి గారి రేడియో నాటిక, 9-55 ఎస్. వి. వస్తా ల్కర్, 10-10 తాజ్యాన్ సుల్తానా, 10-20 బా ఉద్దీన్, 10-30 ఎస్. వి. వస్తా ల్కర్, 10-50 తాజ్యాన్ సుల్తానా.

'నెహ్రూ విధానంతో ఏకీభవిస్తాము'

డా॥ హట్టా అభిభాషణ

హేగ్, నవంబరు 4: "ఆసియా రాజ్యాల కూటమిఅంటూ ఏర్పాటుచేయడం, అట్లా ఏర్పాటయ్యేటట్లు దేనిలోను చేరడంగానీ మా అభిమతంకాదు. మేము భారత ప్రధాని పండిట్ నెహ్రూ ప్రపంచిస్తు ఆశియా విధానంతో చేతులు జోడిస్తాం" అని నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఇండోనీషియా రిపబ్లిక్ ప్రధాని, డా॥ మహమ్మద్ హట్టా స్పష్టం చేశారు.

మా పరిసరాల్లో మా సంబంధించిన కొన్ని ప్రాంతాలు మా దక్కకుండా వున్నవి కొన్ని వున్నాయి. అవి బ్రిటిష్ [illegible]

[illegible]

'పారిశ్రామిక యజమానులతో ప్రభుత్వం పోటీచేయదు'

కంట్రోళ్ల ఆవశ్యకతపై పరిశ్రమల మంత్రి డా॥ ముఖర్జీ వివరణ

నాగపూర్, నవంబర్ 4: భారత ప్రభుత్వ పరిశ్రమల మంత్రి డా॥ శ్యామప్రసాదముఖర్జీ, సి. పి. బేరారు వాణిజ్య మండలిలో నేడు మాట్లాడుతూ, పెట్టుబడిదారులతో ప్రభుత్వం పోటీ చేయదనీ, పరిశ్రమల పరిపూర్ణ సహకారంతో తప్ప ప్రభుత్వంవారు దొంగవ్యాపారం అణచ [illegible]

[illegible]

"కంట్రోళ్లు తప్పవు"

మిల్లు యజమానుల సంఘములో పరిశ్రమల మంత్రి ప్రసంగం

నాగపూర్, నవంబరు 4: భారత ప్రభుత్వ పరిశ్రమలమంత్రి [illegible]

[illegible] చక్కబెట్టగలదన్నారు. పారిశ్రామికులు తమ వైఖరిని మార్చుకొని కార్మికులను భాగస్వాములుగా చూసి, వారి సహకారంతో ఉత్పత్తి హెచ్చించాలన్నారు.

"దేశంలో తగినంత ఉత్పత్తి పంటలేదు. ఆహారం ప్రధానమైనప్పటికి దేశంలో పత్తి పంట హెచ్చితేనేగాని కొరత తీరదు. అవసరవస్తువుల కొరత ఉన్నంతకాలము కంట్రోళ్లు తప్పవు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలను మించి పత్తిని మిల్లు యజమానులే కింద పేసు కంట్రోళ్లు సరిగా అమలుజరుగకుండా చేశారు. మీరు ఉత్పత్తి వినియమాలను చేకూర్చి నాకు చూపండి. నేను తృప్తిపడితే కంట్రోళ్లు ఎత్తివేస్తాను" అని ఆయన అన్నారు.

వస్తువుల ధరలూ, తగినంత ఉత్పత్తి, సక్రమమైన సరఫరా ప్రభుత్వం వాంఛిస్తున్నదనీ, ప్రజాప్రతినిధి అయిన ప్రభుత్వం ప్రజల యోగక్షేమాలకే పాటుపడుతుందనీ, సలహా లిచ్చి మిల్లుయజమానులు ప్రభుత్వంతో సహకరించాలనీ, కేవలం ప్రభుత్వాన్ని విమర్శించి లాభంలేదనీ, ప్రభుత్వకృషి ఫలితంగా 52 పరిశ్రమలకు గాను 42 పరిశ్రమలలో ఉత్పత్తి హెచ్చి ఆ కృషి ఫలిస్తున్నదనీ, మిగిలిన 10 పరిశ్రమలలోకూడా ఉత్పత్తి హెచ్చించే చర్యలు జరుగుతున్నవనీ ఆయన అన్నారు.

ఈ రాష్ట్రంలోని గృహపరిశ్రమలకు మిల్లుయజమానులు సహకారం ఇవ్వాలనీ, రాష్ట్రీయులసంఘంతో పూర్తిగా సహకరించాలనీ డా. ముఖర్జీ హెచ్చరించారు.

సి. పి. గవర్నరు మంగళ్ దాస్ పక్వాసా, ప్రధాని రవిశంకర శుక్లాగారు కూడా ప్రసంగించారు. మిల్లుయజమానుల సంఘాధ్యక్షుడు సి. ఎఫ్. మదన్ డా॥ ముఖర్జీ స్వాగతిం చెబుతూ, కంట్రోళ్ళ మూలంగా నేతపరిశ్రమకు చిక్కులు కలుగుతున్నవనీ, ఉత్పత్తి సక్రమంగా వుండాలంటే [illegible], కేంద్ర కంట్రోలు విధానాలు నిర్దుష్టంగా అయివుండాలనీ, పరిశ్రమల అభివృద్ధి కంట్రోలు బిల్లు కేంద్రంలో చట్టరూపం పొందినట్లయితే పెట్టుబడిదారీ పరిశ్రమలకు నిరుత్సాహం కలుగుతుందని తెలిపారు.

"ఐక్య కేరళరాష్ట్రం అత్యవసరంగా ఏర్పడాలి"

కేరళ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ తీర్మానం

కుత్తాయం, నవంబరు 4: కేరళ జిల్లాలను తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థాన ప్రాంతములనుచేర్చి అయిక్య కేరళరాష్ట్రము ను ఏర్పాటు చేయుటకు, వెంటనే తగు చర్యలను అమలుజరుపవలెనని కాంగ్రెసు అధిష్ఠానవర్గమును కోరుచు నేటిచట సమావేశమైన కేరళరాష్ట్ర కాంగ్రెసు కమిటీ తీర్మానము చేసెను.

ఈ తీర్మానము పి. కె. దామోదరమీనన్ చే (అయిక్య కేరళకమిటీకార్యదర్శి చే) ప్రతిపాదింపబడెను. మొత్తము 114 మంది కమిటీ సభ్యులలో 43 మంది హాజరైరి. [illegible]

[illegible] ననుగాను [illegible].

తీర్మానమును వోటుకుపెట్టగా 28 మంది అనుకూలురు ముగ్గురు ప్రతికూలురు.

కొల్హాపూర్‌లో గోల్వాల్కర్‌కు నల్లజండాలు

144 సెక్షను అమలు

కొల్హాపూర్, నవంబర్ 4: ఆర్. ఎస్. ఎస్. నాయకులు గోల్వాల్కర్ ఈ దేశకొల్హాపూర్ రైల్వేస్టేషనులో దిగగానే ఒక నల్లజండాల ప్రదర్శనం జరిగింది. కొంత మంది రుంపసంఘ్ క్రుతులు విసిరారు. ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలినై. జిల్లా మేజస్ట్రేటు 144 సెక్షన్ అమలుజరిపారు.

కాశ్మీర్ శరణార్థులకు పటేల్ విరాళం

న్యూఢిల్లీ, నవంబరు 4: కాశ్మీర్ లోయలోని శరణార్థుల సహాయార్థం (ముఖ్యంగా చలి కాలపు దుస్తులకై) భారత ఉపప్రధాని సర్దార్ పటేల్ లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఈ శరణార్థి శిబిరాల అజమాయిషీ వహిస్తున్న జనరల్ తిమ్మయ్యగారు ఈదుస్తులు పక్రమంగా శరణార్థులకు అందేటట్లు చూస్తారు. జమ్మూ శరణార్థుల సహాయార్థం ప్రధాని నెహ్రూ 10 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.

చేనేత మగ్గాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

బొంబాయి, నవంబరు 4: నాణ్యత నూలువస్త్రములను మిల్లులలోకన్నా చేనేత కూడా నిర్ణయించి అట్టి రకముల వస్త్రములను చేనేతమగ్గములమీదనే తయారు చేయుటకు అవకాశం కలుగజేయుటకు మిల్లులపోటీ వల్ల దెబ్బతినుచున్న చేనేతమగ్గముల పరిశ్రమను ప్రోత్సహించవలెననియు ఇంతకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ విషయమును పరిశీలించుటకై ఒక కమిటీని ఇండియా ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ మొదటి సమావేశం నవంబరు 7 తేదీన జరుగును.

ఒకవిషయాన్ని డా॥ పట్టాభి స్పష్టంచెయాలి మద్రాసును కోరకుండా, ప్రత్యేకరాష్ట్రం చెయ్యమంటే అది జె. వి. పి. నివేదికను అంగీకరించినట్లా? తిరస్కరించినట్లా?

అయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రశ్న

విజయవాడ, నవంబరు 4: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎమ్. ఎల్. ఏ) గారిట్లా వ్రాస్తున్నారు:-

రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్యగారు ఈమధ్య ఇచ్చిన కొన్ని ఉపన్యాసాలలో ఆంధ్ర, తమిళ ప్రజల సామరస్యాలకోసం, మద్రాసు నగరం, చుట్టుప్రక్కలగల ద్విభాషా ప్రాంతంతో కలిపి ప్రత్యేకనగర రాష్ట్రంగా ఏర్పాటు [illegible]

[illegible] భాగంగా మద్రాసును [illegible] మాత్రమే [illegible] ఆంధ్రులను అడిగారు. ముఖ్యంగా డా॥ పట్టాభిగారి ఇటీవలి ప్రసంగాలు చూస్తే ఇవి జె. వి. పి. నివేదికకు పరిపూర్తిగా [illegible] తోచున్నది.

ఒక విషయాన్ని డా॥ పట్టాభి స్పష్టం చెయ్యాలి [illegible]

[illegible]

గుడివాడలో దాదాపు 3 లక్షల రూ॥ల నష్టం

మునిసిపల్ కమిషనరు అంచనా

నష్టపడిన ప్రాంతాలలో చంద్రమౌళిగారి సంచారం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, నవంబరు 4: ఈ పట్టణంలో తుపాను వల్ల 160 పెంకుటిండ్లు, 3870 పూరిఇండ్లు నష్టపడినట్లు మునిసిపాలిటీవారు తీసిన లెక్కలవల్ల తేలినది. మునిసిపాలిటీ ఆస్తికి 10 వేలనష్టం కలిగిందట. కమిషనరు టి. బసవప్పగారు పట్టణంలో మొత్తం నష్టం రూ 2,98,760/-లని అంచనా వేశారు.

పట్టణంలో పేరుకొన్న చెత్తా చెదారం తొలగించేందుకు సివిల్ సప్లయిల లారీలు [illegible]

[illegible] ఆహారపదార్థాలతో ధరలు విపరీతంగా పెరిగినవి. ఇప్పుడు 0-5-0 చొప్పున అమ్ముతున్నారు పెంకులు వెయ్యి రూ. 8/- లకు దొరికేవి. ఇప్పుడు రూ. 16/- లకు అమ్ముతున్నారు. తాటాకులు, గడ్డి దొరకనే దొరకడం లేదు. పనిపాటలవారి కూలి రెట్టింపయినది.

మంత్రి చంద్రమౌళిగారి పర్యటన

స్థానిక సంస్థలమంత్రి శ్రీ॥ కల్లూరి చంద్రమౌళిగారు ఎం. ఎల్. ఏ. సీతారామాంజనేయులు, లోకల్ బోర్డు [illegible] ఇన్‌స్పెక్టరు వెంకటాద్రి చౌదరి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, జిల్లా బోర్డు అధ్యక్షుడు, ఇంజనీరులతో మొన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు. ఆ రాత్రి జి. కాం. అధ్యక్షుడు [illegible] గారు మంత్రిగారికి గొప్ప విందుచేశారు. మర్నాడుదయం మంత్రిగారు ఎన్. వి. ఎస్. ప్రసాదరావుగారు ఏర్పాటుచేసిన తేనీటివిందులో పాల్గొని, గెదిమ్యా, హైవేస్ శాఖలఉద్యోగులతో, తుపాను వల్ల విపరీత నష్టానికిలోనైన జనార్థనపురం, పుట్టగుంట, ఆరు గ్రామాలను చూశారు. రైతులు, ప్రజలు మంత్రిగారికి నష్టంవివరించి తెలుపుకొన్నారు. తర్వాత మంత్రిగారు ముదినేపల్లి, సింగరాయపాలెం, చేవూరు గ్రామాలు చూశారు. ముదినేపల్లిలో పాటకజనం, 5 రోజులనుంచీ తిండిలేదని మంత్రిగారికి మనవి చేసుకొన్నారు. హనుమార అప్పయ్యగారు [illegible] పాటకజనానికి గృహనిర్మాణ పరికరాలు ముందరైనిచ్చి, పంటనే [illegible] వారికి భోజనవసతు [illegible] గ్రామాలకూ మురుగుపారుదల సదుపాయం కలిగించాలనీ, రెండవ పంటకు నీటిసౌకర్యం, తక్కావి ఋణాలు ఇప్పించాలనీ మంత్రిగారికి విన్నవించారు.

మంత్రిగారు సమాధానం చెబుతూ, ఈ జిల్లాలో నష్టం అంచనా వేయడానికి అధికారులుండా ఉన్నదనీ, బాధితులకు వలసిన సహాయం ప్రభుత్వమే [illegible] మోతుబరులైన రైతులు తోడ్పడాలనీ అన్నారు. రెండవపంటకు నీటిసప్లయి, మురుగుపారుదల సౌకర్యాలు అవసరకాలంలో ఏర్పాటు చేస్తామన్నారు.

తర్వాత మంత్రిగారు కైకలూరు తాలూకా గ్రామాలు చూశారు. ఆ ప్రాంతాల గ్రామస్థులు కొందరు పరిస్థితిని [illegible] వేస్తున్నారు.

మోటూరు

గుడివాడ తాలూకా మోటూరుగ్రామంలో తుపానుకు 200 పెంకుటిళ్ళు, 300 గడ్డియిళ్ళు పడిపోయినవి. 1000 మంది ప్రజలు నిరాశ్రయులు గాయండి, దేవాలయాలలో తలదాచుకొనుచున్నారు. హరిజనవాడ జలమయమై యున్నది. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘంటసాల కృష్ణమూర్తిగారు [illegible] సహాయం [illegible]. పంటలు చాలా నష్టపడియున్నవి.

సమితిలో నేపాల్ సింహళాల సభ్యత్వం

లేక్‌సక్సెస్, నవంబరు 4: నేపాల్, సింహళం, ఐర్, ఫిన్లండ్, ఆస్ట్రియా, జోర్డన్, దక్షిణకొరియా, పోర్చుగల్, ఇటలీ దేశాలు సమితి సభ్యత్వానికై పెట్టుకున్న దరఖాస్తులను పునఃపరిశీలించాలని [illegible] తీర్మానించింది. [illegible]

బీబీనగర్ కేసు విచారణ

రైల్వేస్టేషన్ పాయింట్స్‌మన్ సాక్ష్యం

సికిందరాబాదు, నవంబరు 5: మొహరం పండుగ సెలవుల అనంతరం నేడు ప్రత్యేక న్యాయస్థానం సమావేశమై బీబీనగర్ కేసు విచారణ ప్రారంభించినప్పుడు, బీబీనగర్ రైల్వేస్టేషనులోని పాయింట్స్‌మన్ ఒకడు సాక్ష్యమిచ్చాడు. అతని పేరు చంద్రయ్య.

రజాకార్లు తనను తిట్టినట్లు [illegible] చేశారని, ముస్లిములు [illegible] పెట్టలేదని అతడన్నాడు. రజాకార్లు అబ్బాస్ అలీ అనే మరొక పాయింట్స్‌మన్‌ను కత్తులతో బల్లెములతో [illegible]. ఇది చూడగానే సాక్షికి కాళ్ళు చేతులు చల్లబడి స్టేషన్ మాస్టరు ఇంటికిపారిపోయాడు [illegible] ఎల్లయ్య అనే మరొక పాయింట్స్‌మన్ [illegible] వచ్చాడు. సాక్షి [illegible] కుడికాలిపైన, తలపైన రెండు దెబ్బలు తగిలాయి.

సాక్షి శరీరంపై మచ్చలు చూపింపుమని డిఫెన్సువారు సవాల్ చేశారు. అప్పుడు అధ్యక్షుడు జె. ఏ. సింగ్ భూతద్దం తెప్పించి పరీక్షింపగా మచ్చలు కనిపించాయి.

తరువాత రైల్వేవైద్యుడు డా॥ కె. శివయ్యగారు సాక్ష్యమిచ్చారు. 1948 జనవరి 10వ తేదీన ఆయన సికిందరాబాదులోని లాలాగూడా ఆస్పత్రిలో వుండగా "రక్షించండి" అనే అర్జెంట సందేశం బీబీనగర్‌నుండి వచ్చింది. సంఘటనను వివరిస్తూ, రైల్వే ఉద్యోగులకు వైద్యసహాయం చేయవలసిందని, ఒక తీవ్రపరిస్థితిలోని మనిషిని లాలాగూడా ఆస్పత్రికి రైలులో పంపిస్తున్నామనికూడా ఆ సందేశంలోవుంది. డాక్టర్ శివయ్య దొరికిన మొదటి రైలులో బయలుదేరి, మర్నాడు పదిన్నరకు బీబీనగర్ చేరుకున్నారు. తనకు వచ్చిన వార్తను సాక్షికోర్టువారికి ప్రదర్శించారు.

ముగ్గురు రైల్వేపనివారు, చంద్రయ్య, ఎల్లయ్య, మల్లడు అనువారు చికిత్సకోసం సాక్షిదగ్గరకు వచ్చారు. వీరి వంటిమీద తాను చూసిన గాయాలను సాక్షి వివరించారు. సాక్షి పై ముగ్గురినీ కోర్టులో గుర్తించారు. మరొక, అనుగురికి కూడా డా॥ శివయ్య చికిత్స చేసి ఆసా మంత్రమే తిరిగి లాలాగూడా వచ్చారు.

డా॥ శివయ్యకు ముందు పాయింట్స్‌మన్ ఎల్లయ్య సాక్ష్యమిస్తూ తాను స్టేషన్ మాస్టరు గదిలో దాక్కొనగా, ఇతరులతోపాటు తన్నూ రజాకార్లు కొట్టారనీ, తరువాత తాను పాయింట్స్‌మన్ నని చెప్పగా వీరు వదలివేశారనీ, తన యింటికి కూడా రజాకార్లు వెళ్లి ముట్టడించగా తన భార్య తాను ముస్లిమునని చెప్పిందనీ, అప్పుడు వారు ఇంటిని ముట్టుకోకుండా వదలిపోయారనీ, [illegible] ఉద్యోగులచే తన భార్య చెప్పగా రజాకార్లు నాటిని వదలి [illegible] చెప్పాడు.

పదిమంది హరిజన ముద్దాయిల విడుదల

హైద్రాబాద్ హైకోర్టు వుత్తర్వు

సికిందరాబాదు, నవంబరు 5: హైద్రాబాద్ హైకోర్టువారు నేడు పదిమంది హరిజనులను విడిచిపెట్టవలసిందని, వారింతవరకూ అనుభవించిన 5 నెలల కఠినశిక్షే వారికి శిక్షఅని తీర్పునిచ్చారు. వీరికిదివరలో ప్రత్యేక న్యాయస్థానం (2) 2 ఏళ్ళ కఠినశిక్ష ఇదివరలో విధించింది.

ప్రాసిక్యూషను 5 వారు 1948జూన్, 18న ఈ పదిమంది ఒక పెద్దగుంపుతోకలిసి ఒక గ్రామాన్ని దోచుకుని, కొన్నిళ్లను తగులబెట్టారని, 3 గురు వ్యక్తులను చంపారనీ ఆరోపించారు. ఈ కేసును తాము జాగ్రత్తగా పరిశీలించిన మీదట నేరానికి అసలునాయకులు ఒక పోలీసుసబిన్‌స్పెక్టరు ఒక దేశ్‌ముఖ్ అనీ, వారికి కొందరు రాజకీయ నాయకులు మద్దతు న్నారనీ, వారి ప్రోత్సాహంవల్లనే ఈ కీవప్రజలు నేరానికి పాల్పడ్డారనీ తేలినట్లు న్యాయమూర్తులు చెప్పారు. ముద్దాయిలు తామిక ఎప్పుడూ అపమార్గాన నడవమని, న్యాయబద్ధులమై వుంటామనీ, తమింపుమనీ వేడుకొనటంవల్ల కోర్టువారు వారి విడుదలకు ఉత్తర్వులిచ్చారు.

ఆయుర్వేద యునానీ ఔషధాల ఎగుమతి

భారత ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 5: ఆయుర్వేద యునానీ ఔషధాల ఎగుమతి యథేచ్ఛగా చేసుకో వచ్చుననీ, ఏవిధమైన అనుమతి నిబంధనలూ వర్తించవనీ భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ నేడు ప్రకటించింది.

కమ్యూనిస్టు ముఠాపై పోలీసులదాడి

ఖమ్మంమెట్టువద్ద 5 గురు కమ్యూనిస్టుల మరణం

ఖమ్మంమెట్టు, నవంబరు 4: ఈనెల 2 వ తేదీన అందనాలపాడు గ్రామంలో జరిగిన సంఘటనకు కారకులని అనుమానింపబడిన ఒక కమ్యూనిస్టు ముఠాకోసం పోలీసు అధికార్లు తమ దళమును వెంటబెట్టుకొని ఖమ్మంమెట్టు తాలూకాలోని కాచిరాజుగూడెం, వెంకటాపురం గ్రామాలను నిన్న రాత్రి గాలించారు. పోలీసులు ఈ ప్రయత్నంలోవుండగా వెంకటాపురం [illegible] నంగనవారు త్రినిదాసరావు, అతని అనుచరులు పోలీసులపై కాల్పులు సాగించారు. పోలీసులు ఎదురు కాల్పులు చేశారు. ఈ సంఘర్షణలో త్రినిదాసరావు, అతని అనుచరులు పర్వయ్య, బ్రహ్మయ్య, చినమల్లయ్య, వెంకయ్యలు, మొత్తం 5 గురు కమ్యూనిస్టులు మరణించారు. వారి శవాలు ఖమ్మంమెట్టుకు చేరవేయబడినవి. వీరు అందనాలపాడు హత్యలకు కారకులని అనుమానింపబడింది. వీరివద్ద 2 రైఫిళ్లు, ఒక డి. బి. బి. ఎల్., మరొక ఎ. బి. ఎమ్. ఎల్. తుపాకులు, కొంత మందుగుండు సామాను, కొన్ని రికార్డులు దొరికినవి.

హైదరాబాదుకు మౌలానా అజాద్ రాక

ముస్లిములు కాంగ్రెసులో చేరుతున్నందుకు సంతృప్తి

హైదరాబాదు, నవంబర్ 4: భారత విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ ఢిల్లీనుండి విమానంలో నేడు హకీంపేట విమానాశ్రయంలో దిగి ఇక్కడకు వచ్చారు. ఆయనకు సంస్థాన విద్యామంత్రి రాజా రాయి, ముఖ్య కార్యదర్శి ఎల్. సి. జైన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ బి. యస్. జైట్లీ, స్వామీరామానందతీర్థ, బి. రామకృష్ణారావుగార్లు, ఇంకా కొందరు కాంగ్రెస్ నాయకులు స్వాగతమిచ్చారు.

అబుల్‌హసన్ సయ్యద్ అలీ నాయకత్వాన కొందరు ముస్లిములు మౌలానాను కలుసుకుని సంప్రదించారు. ముస్లిములు బహుళ సంఖ్యలో కాంగ్రెసులో చేరుతున్నారని విని ఆయన సంతృప్తి వెలిబుచ్చారు. కాంగ్రెసు ఒక్కటే ఈ రోజున సమర్థమైన సంస్థ అనీ, భవిష్యత్తును గూర్చి కలత చెందవద్దనీ, ప్రభుత్వానికి సంస్థాన పరిస్థితులు పూర్తిగా తెలుసుననీ, శక్తికొలదీ సంస్థాన అభ్యున్నతికి తోడ్పడుతుందనీ, [illegible] హైదరాబాదు ముస్లిములకు నచ్చచెప్పినట్లు తెలిసింది.

డా॥ శ్యామప్రసాద ముఖర్జీ కూడా నేడు హైదరాబాదు మీదుగా ఢిల్లీ వెళ్లారు.

గారగుంటి హనుమంత రావుగారి అస్తిజప్తు

[illegible], నవంబరు 3: ఈ తాలూకా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గారగుంటి హనుమంతరావుగారి ఆస్తిని గత నెల 25 న ప్రభుత్వంవారు వశపరచుకొన్నారు. ఈజప్తు విషయమైనాముందెవ్వరూ తనకు ఎవరో కక్షచే చేయించినదంటూరనీ, తన సోదరుడు వెంకయ్యగారి భార్య ప్రస్తుతం వుండుకొన్న అన్నకూడా జప్తుచేశారనీ అన్నారు. తాలూకా కాంగ్రెస్ కమిటీకి పద్దెలింగా [illegible] 116/- లు విరాళమిచ్చారు. ఒక హరిజన పాఠశాలకూడా స్థాపించినారు.

నిన్న సెంకిపోయిగ్రామంలో లింగయ్య అనే కమ్యూనిస్టును అరెస్టుచేశారు.


ప్రపంచ ప్రఖ్యాత టేబిల్ టెన్నిస్ ఆటగాళ్లు

హైదరాబాదు, నవంబరు 4: ఇంగ్లండునుండి వచ్చిన ప్రఖ్యాత టేబిల్ టెన్నిస్ ఆటగాళ్ళు బార్నా, బెర్గ్‌మన్ లు భారతీయ ఆటగాళ్ళను నేటి సాయంత్రం అనధికార పోటీలో 5 సార్లు ఓడించారు. మనవారొక్క సారైనా గెలవలేదు. మన జట్టులో నందరాం [illegible] (మద్రాసు) [illegible] (బెంగాల్) ఉన్నారు. [illegible]

[illegible]

రాయలసీమ మహాజన సభ

[illegible]



నిరాధారులైన గుడివాడ చేన ఇరవైవేల ప్రజకు శ్రీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యంగారు అన్నదానం చేస్తున్న దృశ్యం.

కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

పౌరసన్మానానికి పట్టాభిగారి జవాబు

ఈ 14 న ఆంధ్రరాష్ట్రంవిషయమై ప్రధానమైన నిర్ణయంజరుగనున్నది

కర్నూల్, నవంబరు 5:

కర్నూలుజిల్లా పర్యటనకొరకు రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్యపంతులుగారు నిన్న ఉదయం గుత్తి రైల్వేస్టేషనులో దిగిరి. వెంటనే వీరివెంట రాయలసీమ మహాజనసభ అధ్యక్షుడగు శ్రీ యం.కే.వి. రెడ్డిగారు కూడ వచ్చిరి. గుత్తి రైల్వే స్టేషనులో రాష్ట్రపతిగారు బండిమీద దిగగానే కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడగు యస్. శంకరరెడ్డి శాసనసభ్యులగు నివర్తి వెంకటసుబ్బయ్య, జి. వెంకటరెడ్డి, యస్. నాగప్పగారు, రాష్ట్రకాంగ్రెసు సభ్యులైన కె. వెంకటరెడ్డి మొదలగువారు రాష్ట్రపతిగారికి పుష్పమాలలు వేసినపిదప కారులో కర్నూలుకు ప్రయాణమైరి.

ప్యాపలిగ్రామములో పట్టాభిగారికి స్వాగతిపత్రము సమర్పించుచు రాయలసీమ అభివృద్ధికి వారు సహాయముచేయవలసినదని కోరుచు, ప్రభుత్వమువారు తలపెట్టిన పంచాయతీబిల్లును అమలులోకి రాకుండా చేయవలెననియు అందువల్ల 'అరాజకము' ప్రబలి గ్రామములలో కలతలు, కక్షలు యెక్కువకాగలవనిరి.

పట్టాభిగారు బదులు చెప్పుచు ప్రభుత్వము చేయుచున్న పనులయందు సంపూర్ణ సహకారం చూపెట్టవలసినదని ఉద్బోధించుచు, పంచాయితీబిల్లు ప్రవేశపెట్టిన "అరాజకము" ప్రబలునని చెప్పడం తమయొక్క అశక్తియే చాటుచున్నదనియు, యిది వేరేవిధముగా చెప్పవలెనన్న వెళ్లిపోయిన ఇంగ్లీషువారిని తిరిగి రమ్మని చెప్పడం అగుననిరి.

అచ్చటనుండి ద్రోణాచలమునకు రాగా గ్రామప్రజలువారిని అహ్వానించిరి. పంచాయితీబోర్డు అధ్యక్షుడగు కోట్రికె వెంకటశెట్టిగారు పట్టాభిగారికి పుష్పమాలలువేసి కాంగ్రెసునిధికి విరాళములు యిచ్చిరి స్వరాజ్య స్థాపనకై ప్రజలు చేసిన కృషిని వివరించుచు, ఉపన్యసించుచు ప్రస్తుతం ప్రజలలో యేర్పడియున్న అసంతృప్తి, అరాజకమునకు వెళ్లిపోయిన బ్రిటిషువారి శాసనములనియు, జాతీయ ప్రభుత్వాన్ని నిష్కారణముగా యిందుకొరకై నిందించడం తగదనియు ప్రజలు సహకరించి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమములను నెరవేర్చవలెనని ఉద్బోధించిరి.

భోజనానంతరం పట్టాభిగారు కర్నూలుకు ప్రయాణమైరి. కర్నూలు రహదారి బంగళాలో నగరపు పలువురు పట్టణవాసులు వారికి పుష్పమాలలువేసి సత్కరించిరి.

తరువాత పట్టాభిగారు మున్సిపల్ చైర్మన్ సాహెబ్ ఆజిఖాన్ మరియు సలాం ఖాన్‌గారు యిచ్చిన అల్పాహార విందును స్వీకరించి కాంగ్రెసు నిధికై వారు సమర్పించిన రూ. 527/- స్వీకరించిరి.

కర్నూలు పురపాలక సంఘమువారు డాక్టరు పట్టాభిగారికి స్వాగతపత్రము హిందీలో సమర్పించుచు, పట్టాభిగారు ఆంధ్రరాష్ట్ర సత్వరనిర్మాణమునకు కృషి చేయుటకై కర్నూలులో విశ్వవిద్యాలయమునుకూడ యేర్పరుచుటకు వారి సహాయము కావలెనని కోరిరి.

శ్రీ పట్టాభి సీతారామయ్యగారు మొట్టమొదట హిందీలోను, ఆటు తరువాత తెలుగులోను ఉపన్యసించుచు మున్సిపాలిటీ వారు తనకు స్వాగతపత్రమును హిందీ భాషలో సమర్పించుదామనియు త్వరలో దేశభాష కానున్న హిందీని నేర్చుకొనుటకు ప్రోత్సహించినట్లు ఈ సభ హిందూస్థానములో అఖిలభారత ప్రజలతో దేశ పరిస్థితులను చర్చించుటకు వీలు లేదని చెప్పుచు, ఆంగ్లేయులున్నప్పుడు మాతృభాషను చూపెట్టిన శ్రద్ధ, కృషి, హిందీభాషకు చూపెట్టిన త్వరలో దక్షిణ దేశీయులు ఉత్తర హిందూస్థానమువారితో సరిసమానులగుదురనిరి.

ఆంధ్రరాష్ట్ర విషయమై నిశ్చయముగా మాట్లాడుచు రానున్న ఆంధ్రరాష్ట్ర విషయము ఈనెల 14వ తేది ఒక నిర్ణయము యిర్వాలిపించుచున్నందున ఆంధ్రులయొక్క క్షేమమును మరచి మదరాసు రాలేదని కోపముతో యిప్పుడున్న తమిళమును పోగొట్టుకొనిన రాష్ట్రము తమకు యెప్పుడు చేకూరునో చెప్పలేమనియు, నాయక త్రయ నివేదికలో కూడ మదరాసు ప్రత్యేక రాష్ట్రము చేయరాదని చెప్పనందున మదరాసుకూడ బొంబాయి లాగు ప్రత్యేకరాష్ట్రము అగుటకు అవకాశమున్నదని తెలుపుచు యీ విషయమై కాంగ్రెసు వర్కింగుకమిటీలో చర్చకు వచ్చినపుడు పటేలుగారు, ఇంగ్లండులో ప్రసవవేదనతో తల్లి బాధపడుచున్నప్పుడు తల్లిని కాపాడుటకు జూచెదరనియు, జర్మనీలో తల్లిని పోగొట్టి శిశువును కాపాడుటకై చూచుదురనియు అయితే ఆంధ్రులు రాష్ట్రవిషయమై మదరాసుగురించి లగ్నపథ్యం చేయుట తల్లిని, శిశువును పోగొట్టుకొనులాగున్నదని తెలిపిరని తెలుపుచు, కాబట్టి ఆంధ్రులు హైదరాబాదు సంస్థానము భాషలవారీగా విభజించబడినచో విశాలాంధ్ర యేర్పడు అవకాశము కనిపించుచున్నప్పుడు, మదరాసు నాకప్పుడు రాష్ట్రమేవద్దని చెప్పిరని విశ్వసించుచున్నానని కోరుచు, అందువల్ల మదరాసు తమిళులకు చెందవలెనని తాను చెప్పననిరి.

కర్నూలు పురపాలక సంఘ సభ్యులకు సలహాయిచ్చుచు ప్రతిపక్ష్యుడు ప్రతివిరోటం సులో జరుగబోవు విషయమై బాగ గా చదువుకొని, సమావేశములకు సరిగా హాజరగుచు, ఓటుకువచ్చినపుడు మనస్సాక్షి ప్రకారము నడుచుకొనవలెనని తెలుపుచు మూడుసూత్రములు మరువనియెడల ప్రజలకు మేలుచేసినవారగుదురనిరి.

అటుతరువాత పట్టాభిగారిని పట్టణ కాంగ్రెసువారు ఊరేగింపుతో పట్టణముఖ్య వీధుల వెంబడి తీసుకొనివెళ్లిరి. దారిలో పలుచోట్ల పట్టాభిగారికి అనేకులు పుష్పమాలలు వేసిరి. పలుచోట్ల రాష్ట్రపతిగారికి స్వాగత తోరణములు కట్టబడియుండెను. దారిలోనున్న మశీదుల ముందరకూడా మేళములు ఆపుదలచేయక ఊరేగింపును తీసుకొని పోయిరి.

ఊరేగింపు తదనంతరం డాక్టరు పట్టాభిగారు గొప్ప బహిరంగసభలో సుమారు రెండు గంటలసేపు పలు విషయములపై దీర్ఘముగా ముచ్చటించిరి. దూరశ్రవణ యంత్రములు సరిగా పనిచేయనందున శ్రీ యస్. నాగప్పగారు పట్టాభిగారి మాటలను గట్టిగా ప్రజలకు వినిపించిరి. సుమారు 5000 మంది ప్రజలు ఉపన్యాసమును శ్రద్ధతో ఆలకించిరి. దూరశ్రవణ యంత్రము లేనిలోటును శ్రీ నాగప్పగారు తీర్చినందులకు ప్రజలు అతనిని చాల మెచ్చుకొనిరి.

పట్టాభిగారు జాతీయ ప్రభుత్వమున్నందువల్ల ప్రజలు యేవిధముగా ప్రభుత్వానికి సహకరించవలెనో తెలుపుచు ఆంగ్లేయులు దేశమును విడిచివెళ్లినను వారి క్రిందతర్ఫీదు పొందిన ఉద్యోగులు యింకను వారి పద్ధతులను మార్చుకొనలేనందువలన వగచుచు రాబోవు యెన్నికలలో తమకు సేవ చేయగలరని విశ్వాసమున్న వారికే ఓటు యిచ్చుకోవచ్చుననుచు అటువంటి అర్హతలు కాంగ్రెసు వారికి ఉన్నయెడల వారికి ఓటుయివ్వవచ్చుననిరి.

దేశములో కోర్టులు కచ్చేరీలకు పోవు పద్ధతి మానుకొని, వెనకబడియున్న అన్ని కళలను పునరుద్ధరించుటకు కృషి చేయవలెననియు ప్రతిఒక్క కార్యమందును దేశమునకు మేలు కలుగునా అని ఆలోచించి చేయవలెననిరి.

రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయము ఉండుట, క్షేమస్కరమని తెలుపుచు ఒక భాషగల ప్రాంతాలలో రెండు ఉండుట హానికరము కానప్పటికి, ద్విభాషా ప్రాంతాలలో ఒక విశ్వవిద్యాలయం మాత్రం కూడదనిరి.

బహిరంగసభ అనంతరం కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ వి. వి. సర్వారెడ్డిగారితో విందారగించిరి.





విశాఖపట్నంలో నెలంపేట, పోర్టురోడ్డు, దొండపర్తిరోడ్డు ప్రాంతాల్లో ఆరడుగుల నీరురావడంవల్ల దాదాపు 5000 మంది ప్రజలు నిరాశ్రయులైనారు. ఒకధాన్యం మిల్లులోపల నాలుగడుగుల నీరు నిలచిపోవడంవల్ల ధాన్యంబస్తాలు చాలాపాడైపోయినవి.

రాష్ట్ర ఆర్థికస్థితి

మంత్రివర్గ చర్చ

మదరాసు, నవంబరు 5: ఇండియా ప్రభుత్వము మదరాసు ప్రభుత్వము కోరిన ఆరుకోట్ల రూపాయల ఋణము ఇచ్చుటకు నిరాకరించినందున ఏర్పడిన పరిస్థితి నేటి మంత్రివర్గ సమావేశములో చర్చించినట్లు తెలియుచున్నది సమావేశమునకు ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షత వహించిరి.

ఈ సందర్భములో పెద్ద పెట్టుబడి ఖర్చులనిమిత్తం ప్రజలనుండి ఋణములు రాబట్టుటకు కొన్ని నిర్ణీత సూచనలను ఆర్థికమంత్రి చేసిరి.

మదరాసుప్రభుత్వ ఆర్థికస్థితి, ఆర్థిక మంత్రిగారి సూచనలను చర్చించుటకు అసెంబ్లీలో ఒకరోజును ప్రత్యేకముగా నిర్ణయించెదరని కూడ తెలియుచున్నది

మదరాసుప్రభుత్వ సూచనలు ఇండియా ప్రభుత్వమునకు తెలిపి వారి అభిప్రాయము తెలిసినపిమ్మట మరల ఈ విషయము మంత్రివర్గములో చర్చించెదరు.

విషిన్‌స్కీకి ఇన్‌ఫ్లుయాంజా

లేక్‌సక్సెస్, నవంబరు 4: సోవియట్ విదేశాంగమంత్రి వైషిన్‌స్కీకి ఇన్‌ఫ్లుయంజా జ్వరంవచ్చినట్లు ఆయన డాక్టర్లు ఇవ్వాళ ప్రకటించారు.

సోవియట్ విదేశాంగమంత్రి సోమవారంనాడు అమెరికన్ విదేశాంగ మంత్రిని కలుసుకోవలసివుంది. ఇప్పుడు ఈ జ్వరం రావడంవల్ల ఈసమావేశంలో ఆయన పాల్గొనగల్గిందీ లేనిదీ డాక్టర్లు చెప్పలేకుండావున్నారు.

సర్ చింతామణి దేశముఖ్

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 5: సర్ చింతామణి దేశముఖ్ నవంబరు 18వ న్యూఢిల్లీకివచ్చి, చలికాలమంతా ఇక్కడే ఉండి, రిజర్వుబాంకుతో ఆయనకున్న చిరకాలానుభవాన్ని పురస్కరించుకొని, ద్రవ్యమారకం విలువ తగ్గింపువల్ల ఏర్పడిన సమస్యలపై ఇండియా ప్రభుత్వానికి అమూల్యమైన సలహాలివ్వనున్నారు. రిజర్వుబాంకుకు డిప్యూటీగవర్నరుగా నియమించబడిన రంగనాథన్‌కూడా ఆ సమయానికే ఇక్కడికి వస్తారట.

గ్రామాలలో బాంకులు

బొంబాయి, నవంబరు 5: పల్లెపట్టులలోని ప్రజలలో బాంకులలో డబ్బుదాచుకొనే అలవాటు ప్రచారం చేయడానికిగాను మార్గాలన్వేషించడానికి భారత ప్రభుత్వంవారు త్వరలో ఒక కమిటీ నియమిస్తారట.

ఈ సందర్భంలో దేశంలోగల బాంకులన్నిటినీ అడిగడమూ, కొన్ని బాంకులు పల్లెలలో బ్రాంచీలు ఏర్పాటుచేయడానికి కొన్ని వసతులు కోరడమూ జరిగింది.

బొంబాయి రాష్ట్ర సహకార సంస్థవారు, గ్రామాలలో బాంకులేర్పాటు చేసే అవకాశం రిజర్వుబాంకు ఆపరేటివు బాంకులకే ఇవ్వాలని సూచన చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసే కమిటీలో తమకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వవలెనని కూడా వారు కోరారు.

రాష్ట్రకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

టిక్కెట్లతో ప్రేక్షకులు హాజరు కావచ్చు

విజయవాడ, నవంబరు 5: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి ఈ క్రింది విధముగా వ్రాస్తున్నారు:

ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణ సమస్యపై రాష్ట్ర కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం రేపు 11-వ తేదీన ఒక నిర్ణయానికి రాబోతున్నది. ఈచారిత్రాత్మక సమావేశానికి ప్రేక్షకులు హాజరు కావచ్చునా అని పలువురు వ్రాస్తున్నారు. ప్రేక్షకులు టిక్కెట్లతో సమావేశానికి హాజరు కావచ్చునని రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి గారు తెలియజేస్తున్నారు

రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయమందు 10-వ తేదీ ఉదయంనుంచీ రు 50, రు 10, రు 5, రు 2 ల టిక్కెట్లు అమ్మబడతారు.

కూనూరులో భూకంప సూచనలు

రెండు ఫర్లాంగుల అఖాతం

కూనూరు, నవంబరు 5: ఇక్కడకు అయిదు మైళ్ల దూరంలో ఉన్న వెల్లింగ్టను దగ్గరగా భూకంపంవల్ల రెండు ఫర్లాంగుల దూరం అఖాతం ఏర్పడింది. బురద, భూమిలోనుంచి విపరీతంగా పైకి వచ్చి ప్రవహించింది. బుధవారం రాత్రి కాపలాకాస్తున్న ఒక ముసలివానికి 20 అడుగుల ఎత్తువరకు పైకి ఎగజిమ్ముతున్న వరద వెల్లువ కనిపించింది. ఆ ముసలివాడు ఆ సమీపంలో వున్న ఇటుక ఆవం కాపలాకాస్తున్నాడు. అతడు అదిచూచి వెంటనే ఇంటికి పరుగెత్తుకొని వచ్చాడు. తన ఇంటిమీద 55 అడుగుల వరకు నల్లరేగడిమట్టివంటి బురద కమ్ముకుంది. ఆ గుడిసెకు ఎదురుగా రెండు ఫర్లాంగుల నిడివిని ఒక పెద్ద అఖాతం ఏర్పడింది.

ఇది 20, 30 అడుగులలోతు ఉండవచ్చునని తెలుస్తున్నది. ఈ అఖాతంలోనించి భూగర్భంలో ఉన్న బురద పైకి పొంగి వచ్చినట్లు కనిపిస్తుంది. ఇక్కడనే కాక ఈ ప్రదేశంలో అంతటా, ఇట్లాంటి చిన్న చిన్న అఖాతాలు కనిపిస్తున్నాయి.

దీనివల్ల ఇటుక ఆవం పాడయింది. ఇంకా ఈ సమీపంలోవున్న కాయగూరల పొలంకూడా పూర్తిగా పాడయిపోయింది.

అయితే ఈ భూకంపానికి బాగా సమీపంగావున్న పల్లెటూర్లం ఏమీ దెబ్బతినలేదు ప్రాణనష్టంకూడా ఏమీ జరగలేదు, ఒక్క ఊర్నించి వేలాదిజనం ఈ భూకంపం జరిగిన ప్రదేశానికివచ్చి చూచిపోతున్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల తగ్గింపు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, నవంబరు 5: భారత ప్రభుత్వంలోని ఉన్నత కార్యదర్శివర్గంవారు సమావేశమై తమ వేతనాల కత్తిరింపుకు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది 2 వేల రూపాయలు ప్రాతిపదిక వేతనంగా అట్టేపెట్టుకొని దానికి పైబడిన మొత్తాలలో నాలుగవవంతు తగ్గించుకొనడానికి వీరు నిర్ణయించారు. అంటే 4 వేలు జీతం పుచ్చుకొనే అధికారి 500 తగ్గించుకొంటాడు. ఈ నిర్ణయం కార్యదర్శులకు సంయుక్త కార్యదర్శులకు మాత్రమే వర్తిస్తుంది. జీతాల తగ్గింపుతోబాటు ఆదాయపు పన్ను తగ్గింపు కూడా వుంటుంది కనుక ఇందువల్ల అధికంగా కలిసిరాదు. అయినా ఇలా చేయడంవల్ల ఇతరులకు గుణపాఠంగా ఉంటుందనీ, ఆర్థికక్లిష్టపరిస్థితినిగురించి ఉద్యోగులకుకూడా ఆందోళన ఉన్నట్లు రుజువవుతుందనీ భావించబడుతున్నది.

ప్రావిడెంటు ఫండుకింద మినహాయింపులు, పొదుపుచెయ్యించాలనికూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది. దీనికి బదులుగా నిర్బంధంగా డబ్బు పొదుపుచేయించవచ్చును. ప్రావిడెంటుఫండు చెల్లింపులు ఈ విధంగా ఉండాలి: 250 మొదలు 500 వరకు నెలజీతాలు కలవారు రూపాయికి అణావంతునా, 500 మొదలు 1000 వరకు నెలజీతాలు కలవారు రూపాయికి అణన్నరవంతునా, 1000 మొదలు 2000 వేలవరకు జీతాలుగలవారు రూపాయికి 2 అణాలవంతునా, 2000, 3000 మధ్య జీతాలు గలవారు 2 న్నర అణాల వంతునా, 3000 పై జీతాలు కలవారు 3 అణాలవంతునా ప్రావిడెంటు ఫండు కట్టాలి. 1952 మార్చి 31 నాటికి ఆర్థిక దుస్థితి తొలగిపోతుందని భావించబడుతున్నది. కనుక పై రెండు పద్ధతులు ఆనాటి వరకే అమలు జరగాలి. అయితే ఇప్పుడు అమలుజరిగే జీతాలతగ్గింపు శాశ్వతంగా అమలు జరుగుతుందని భావించబడుతున్నది. ఈ రెండు విధానాలనుగురించి స్వేరలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియజేయవచ్చునట.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press. No. 7. Thambu Chetty St. Madras